
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 15 సెప్టెంబర్ 2025
పేజీలు 11




- నార్పల హెచ్ఎల్సీ పూడిక తీత పేరుతో అవినీతి
- ప్రజా ప్రతినిధుల ప్రమేయంపై అనుమానం
- జిల్లా అధికారులు స్పందించాలంటున్న స్థానికులు

# రూ. 30 లక్షలు ఉపాధి పనుల్లో దోపిడి!

అనంతపురం, మేజర్ న్యూస్

శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని హెచ్ఎల్సి పూడికతీత పేరుతో రూ. 28 లక్షలు, జంగిల్ క్లియరెన్స్ అంటూ మరో 2 లక్షలు మొత్తానికి రూ.30 లక్షల వరకు ఉపాధి పనుల్లో దోపిడీపర్వం సాగిందని తెలిసింది. అందుకు సంబంధించిన బిల్లులు కూడా చక చకా సాగడంపై స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందని, అందువల్లే దొంగ బిల్లులకు అధికారులు సహకరించారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

02

## ఖంగుతిన్న నీటిపారుదల శాఖ




నీటిపారుదల శాఖ పనులను వారికే తెలియకుండా చేసినట్లు చూపి.. బిల్లులు డ్రా చేయడంపై ఆ శాఖ అధికారులు కంగు తిన్నారని తెలిసింది. ఇదే విషయంపై మా పనులకు మీరెందుకు బిల్లులు చేసుకున్నారంటూ.. సంబంధిత అధికారులపై ఆగ్రహం కూడా వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదే విషయంపై దోపిడీ వ్యవహారం మీడియా, సోషల్ మీడియా మాధ్యమాలలో రచ్చ కెక్కడంతో డిప్యూటీ కలెక్టర్ స్పందించినట్లు సమాచారం. ఆ ఉన్నత అధికారి సైతం నిజాయితీగానే విచారణ నిమిత్తం పని ప్రదేశానికి వచ్చి నివ్వెరపోయినట్లు తెలిసింది. పూడిక తీసిన మట్టిని ఎక్కడ వేశారని ఉపాధి సిబ్బందిని కూడా ప్రశ్నించగా ఉలుకు.. పలుకు లేకుండా ఉండడంపై రూ. 30లక్షలు ఉపాధి నిధులు స్వాహా అయినట్లు రుజువైందని తెలిసింది.



# సర్వే నెంబర్ 24 (1బి)లో.. హైకోర్టు ఆదేశాలు ధిక్కరణ!

### విలువైన భూమిని అపరిచితులు ఆక్రమించే ప్రయత్నం

### జిల్లా కలెక్టర్ చొరవ చూపాలంటున్న బాధిత కుటుంబాలు

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 24/ 1బి లో 2.70 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిపై దశాబ్దాలుగా పలు కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి. గతంలో ఇక్కడే కంకర కొట్టుకుని అమ్ముకుని జీవించేవారు. అయితే గత ప్రభుత్వం నుండి కాసింత వీరికి ఇబ్బందికరంగా మారడంతో కోర్టును 06-09-2024లో ఆశ్రయించారు. హైకోర్టు సైతం ఆ భూమిలోకి ఎవరో చొరబడరాదని, యధాతథంగా ఏ విధంగా ఉంటే ఆ విధంగా ఉండేలా నెంబర్ 19482 స్టేటస్కో ఇవ్వడం జరిగింది. అయితే హైకోర్టు

మిగతా 3లో

# రోడ్లు, డ్రైనేజీలు 'మాయం'!



### వెలుగులోకి తెలుగు తమ్ముళ్ల చేతివాటం

- పనులు చేయకుండానే చేసినట్లుగా రూ.లక్షల్లో మింగుళ్ళు
- పక్కా ఆధారాలతో బహిర్గతం చేస్తున్న మేజర్ న్యూస్
- అవినీతిని చూసి బిత్తర పోయిన గ్రామీణులు
- కలెక్టర్ చొరవతో దర్యాప్తు, నిఘా సంస్థలు దృష్టి పెడితే ఇంటిదొంగలు అవుట్

శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్

ఆలు లేదు శూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా మరో సంఘటన సింగనమల నియోజకవర్గంలోని నార్పల మండలంలో వెలుగు చూసింది. అక్రమ సొమ్ము ఆర్జన, ధన దాహానికి బానిసలైన కొందరు తెలుగు తమ్ముళ్లు. అధికార ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని అప్పట్లోనే రోడ్లు డ్రైనేజీలు వేయకుండా వేసినట్లుగా అది కూడా నార్పల మండలంలోని సుప్రసిద్ధ ప్రఖ్యాతి గాంచిన గూగూడు పుణ్యక్షేత్రంలో ఈ సంఘటన చోటు చేసుకోవడంపై పెద్ద ఎత్తున దుమారం రేగుతుంది.

మిగతా 03

### జిల్లాకు కొత్త బాస్ రాకతో

### ఏడాదిన్నర కాలంగా పెరిగిన క్రైమ్ రేట్

# పురంలో పెండింగ్ కేసులు కొలిక్కి వచ్చేనా..?



- ఎస్బిఐ బ్యాంకులో భారీ చోరీ కేసులో తూతూ మంత్రంగా రికవరీ ..?
- కొండను తవ్వి ఎలకను పట్టినట్లు చందంగా మారిన పోలీసుల తీరు..?

గడచిన ఏడాది కాలంగా చూసుకుంటే శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం లో పలు హత్యలు, దారి దోపిడీలు, ఇంటి దోపిడీలు పదుల సంఖ్యలో జరిగాయి. వాటిని అరికట్టడం లో రక్షక బట్టలు అంతంత మాత్రంగానే పనిచేశారని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

మిగతా 02

# రూ. 30 లక్షలు ఉపాధి పనుల్లో దోపిడి !

▸▸ మొదటి పేజీ తరువాయి

**అయితే ఇది ఇలా ఉండగా..**

స్వాహా సొమ్ము రికవరీ చేయకుండా శింగనమల నియోజకవర్గ ముఖ్య ప్రజా ప్రతినిధి చక్రం తిప్పుతున్నట్లు సమాచారం..

ఇదే కాదు ఇదే పనులపై దాదాపు 65 లక్షల రూపాయలు బిల్లులు చేసేందుకు ఇరిగేషన్ అధికారులు సిద్ధమైనట్లు సమాచారం. నేను నిజాయితీ, నా శాఖ నిజాయితీ అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ శాఖలో శింగనమల నియోజకవర్గంలోనే రూ, కోట్ల రూపాయలు దోపిడీ జరుగుతున్న ఆధారాలు ఉన్నా సంబంధిత జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక ఉన్న బలమైన శక్తి ఎవరు అన్నది తెలియాల్సి ఉంది. ఉపాధిలో ఎలాంటి అక్రమాలు జరగకుండా నిత్యం పర్యవేక్షణ జరిపేందుకు టీఏ, ఈసీ, ఏపీ వో, ఎంపీడీఓ, ఏపీడీ, పీడీ ఆ పై ఉన్నతాధికారులు ఉన్నప్పటికీ ఇంత దర్జానా అవినీతి జరగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఈ దోపిడీ పై అధికారులకు ఏమైనా వాటాలు ఉన్నాయా..?**

ఇన్ని ఆధారాలు ఉన్నా రికవరీ చేయడంలో ఆ అధికారుల స్వార్థం అందులో ఏమైనా ఉందా..? ఇంటి దొంగలను కాపాడే పనిలో అధికారులు ఉన్నారా. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోపిడీకి గురైన 30 లక్షల రూపాయలను రికవరీ చేస్తారా..! లేకుంటే ఎప్పటిలాగానే వాటాలు పంచుకుని మౌనంగా ఉంటారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు..

**జిల్లాకు కొత్త బాస్ రాకతో..**

# పురంలో పెండింగ్ కేసులు కొలిక్కి వచ్చేనా...?

**హిందూపురం మేజర్ న్యూస్ :** దీనికి ఉదాహరణ దాదాపు పురంలో ఇటీవల జరిగిన వినాయక శోభాయాత్ర లో వెయ్యి మంది పోలీసు గట్టి బందోబస్తు ఉన్నప్పటికీ మహిళలపై కత్తులు తో బెదిరించి దుండగులు కలకలం రేపినప్పటికీ చలనం లేని పోలీసులు తీరు. ఈ నేపథ్యంలో హిందూపురం నియోజకవర్గంలో శాంతి భద్రతల విషయంలో లోకల్ పోలీసులు ఫోకస్ తక్కువగా ఉంది అని చెప్పడానికి ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ప్రధానంగా చెప్పవచ్చు. చిలమత్తూరులో అత్తా కోడలు పై గ్యాంగ్‌రేప్ తో మొదలుకొని గత నెలలో తూముకుంట పారిశ్రామిక వాడలో జరిగిన ఎస్బిఐ బ్యాంక్ చోరీ వరకు పదుల సంఖ్యలో కొన్ని కేసులో పోలీసులకు సవాల్ గా మిగిలాయి. వెంకటాద్రి లేఔట్ లో ఒక రియాల్టర్ ఇంటిలో సినీ పక్కిలో దుండగులు ఇంటిలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులను తాడులతో కట్టివేసి బంగారం ధోచకేల్లారు. ఈ కేసులో రాబడి రికవరీ చేసి కేవలం ఒక ముద్దాయి అరెస్ట్ చేశారు. మరి కొంతమందిని పరారీలో ఉన్నట్లు చూపించారు. లేపాక్షి మండలంలో వివాహేతర సంబంధం కారణంగా జరిగిన దారుణ హత్య కలకలం రేపింది. తల మొండం ని వేరుచేసి పడేశారు. ఈ కేసును నీరు గారిచ్చినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. మరోపక్క ఒకే రోజు మూడు చోట్ల పెద్ద ఎత్తున ఇంటి దోపిడీలు జరిగాయి. ఇకపోతే తూమకుంట పారిశ్రామిక వాడలో ఎస్బిఐ బ్యాంకులో ఏకంగా 12 కోట్ల రూపాయల విలువచేసే బంగారం, 38 లక్షల రూపాయల నగదు దోచుకు వెళ్లారు దుండగులు. ఈ కేసులో కేవలం రెండు కేజీలు రికవరీ చేసి ఒక ముద్దాయి ని అరెస్టు చేసి రిమాండ్ పంపించి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తుంది. మరొక ముద్దాయి పరారీలో ఉన్నట్లు మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు పోలీసులు. మరోపక్క హిందూపురంలో గంజాయి ఏరులై పారుతున్న వాటిని అరికట్టడంలో కనీసం అవగాహన కార్యక్రమం కల్పించడంలో కూడా పూర్తిస్థాయిలో లోకల్ పోలీసులు ఫెయిల్ అయ్యారని చెప్పవచ్చు. గంజాయి విక్రయితులతో కొంతమంది పోలీసులకు కూడా సంబంధాలు బాగా ఉన్నట్లు పెద్ద ఎత్తున పట్టణంలో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీనికి ఉదాహరణ ఓ పోలీస్ బాస్ కారు గంజాయి ముఠా పట్టబడడం గమనార్హం ఇలా ఉండగా కొంతమంది సిబ్బందికి బదిలీలు వచ్చినప్పటికీ ఇక్కడే పాతకపోవడంతో నేరచరిత్ర కలిగిన వారితో వీరికి సంబంధాలు ఉండాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొంతమంది సిబ్బందిని కూడా గతంలో పనిచేసిన ఎస్పి వివరాలు సేకరించి మరోచోటికి బదిలీలు చేసినప్పటికీ డిప్టేషన్ పైన మరల హిందూపురం నియోజకవర్గం లోని చేరారు.

వీరు ద్వారానే బ్యాంకు దోపిడీ కేసులో ప్రధాన ముద్దాయి ని చేదించడం లో ఆ పోలీసుల కీలక పాత్ర పోషించినట్లు చర్చనీరసమైంది. అయితే హిందూపురంలో జరుగుతున్న దోపిడీల గురించి పాత నేరస్తులపైన అనుమానాలు వ్యక్తం అవుతుండడంతో వారికి పోలీస్ కిందిస్థాయి సిబ్బంది సహకారం పూర్తిస్థాయిలో ఉందని ఆ శాఖలను పెద్ద ఎత్తున చర్చించుకుంటు న్నారు. ఇందులో భాగంగానే ఇటీవల రోజు రోజుకి పెరుగుతున్న పసిడి ధర తో అంతరాష్ట్ర ముఠా లకు హద్దు అదుపు లేకుండా పోతుంది. దొంగ బంగారానికి హిందూపురంలో బంగారు దుకాణాలకు ఫుల్ గిరాకీ గా మారినట్లు తెలుస్తుంది. శ్రీ సత్యసాయి జిల్లా నూతన ఎస్పీగా సత్యకుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కొత్త బాస్ రాకతోనైనా హిందూపురంలో పనిచేస్తున్న పోలీసులు వారి పనితీరు మెరుగు పరుచు కుంటారో లేక యధాతతంగా ఉంటారు వేచి చూడాలి.

# ఉపాధ్యాయ సమస్యలపై రణభేరి జాతను జయప్రదం చేయండి..

**యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా**




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యారంగ సమస్యలు ఆర్థిక ఆర్థికేతర సమస్యలపై యుటిఎఫ్ చేపట్టిన రణభేరి జాతను విజయవంతం చేయాలని ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో జరిగిన యుటిఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీరాజా, జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి ఐఆర్ ను ప్రకటిస్తామని నమ్మబలికి ఉద్యోగ ఉపాధ్యాయులతో లబ్ధి పొందిన తరువాత వారి న్యాయమైన సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా పెడచావున పెట్టడం చాలా హేయమైన చర్య అన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు నాలుగు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. గత పిఆర్సి బకాయిలు 30 వేల కోట్లు ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించవలసి ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే సెల్ ఫోన్ లేని పాఠశాల వ్యవస్థను తీసుకురావాలని తెలిపారు. రేపు కర్నూలు లో ప్రారంభమైన పశ్చిమ రాయలసీమ రణభేరి ప్రచార జాత రెండవ రోజైన 16వ తేదీన మంగళవారం అనంతపురము జిల్లా గుంతకల్లు నుండి ప్రారంభమై ఉరవకొండ కళ్యాణదుర్గం మీదుగా ప్రయాణిస్తూ మార్గ మధ్యమున ఉపాధ్యాయులతో కలిసి చర్చించి సమస్యలను సేకరిస్తూ అనంతపురము చేరుకుం టుందన్నారు. జాతా వాహనంతో పాటు ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. అనంతపురము కళ్యాణదుర్గం బైపాస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు బైక్ ర్యాలీ జరుగుతుందని, కావున రణభేరి ప్రచార జాత బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని విజయవం తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య జిల్లా సహాధ్యక్షులు రామప్ప సహాధ్యక్షురాలు సరళ కోశాధికారి రాఘవేంద్ర జిల్లా కార్యదర్శి ప్రమీల అర్జున్ సంజీవ్ కుమార్ శేఖర్ సుబ్బరాయుడు అబ్దుల్ వహాబ్ మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు శివానంద జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.






**ప్రభుత్వ ఆసుపత్రి ముందు**

# వేలాడుతున్న విద్యుత్ తీగలు

**108, 104 రావాలంటేనే భయం భయం**

**గత నెలలో తప్పిన పెను ప్రమాదం**

**ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత**

**కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ముందు పవర్ సప్లై అవుతున్న మెయిన్ అవుతున్న మెయిన్ విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతూ ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రికి అత్యవసర సమయంలో 108 వాహనము 104 వాహనము రావాలంటేనే ఈ తీగలు ఎక్కడ తగులుతాయోనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. ఈ విద్యుత్ తీగలను సరిచేయాలని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పెడితే విని పెట్టారని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ఆస్పత్రికి కమిటీ సభ్యులు తెలియజేశారు. చాలా కాలంగా ఈ విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు విద్యుత్ అధికారులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ విద్యుత్ తీగలను సరిచేయాలని అధికారులకు చెప్పగా మా వాళ్ళకి చెప్పాను అక్కడ స్తంభం వేసి వైర్లను పైకి లాగాలని అని అన్నారు, కానీ లైన్మెన్ మాకు ఎవరూ చెప్పలేదని చెబుతున్నారు. విద్యుత్ అధికారులు రేపు మాపో అంటూ మాటలతోనే మాటను దాటివేస్తున్నారు అన్నారు. ఒక స్తంభాన్ని అడిషనల్ గా వేసి విద్యుత్ వైర్లను పైకి లాగాలని లేనియెడల చాలా ప్రమాదం జరుగుతుందని అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బంది అవుతుందని తెలిపారు. ఇదివరకే ఆ దారిలో వెళుతున్న ఒక చిన్న వ్యాను విద్యుత్ వైరు తగలగా షార్ట్ సర్క్యూట్ అయింది కానీ ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

ఒకవేళ జరగరాన్న ప్రమాదం జరిగితే ఎవరూ దానికి బాధ్యులని షేక్ హుస్సేన్ ఆవేదన చెందరు. ప్రమాదం చెప్పి రాదు కదా ప్రభుత్వ ఆసుపత్రి ముందుకు 108, 104 అంబులెన్స్ రావాలన్నా కూడా భయపడుతున్నారు. ఎందుకంటే విద్యుత్ వైర్లు కిందికి రావడంతో మేము రాలేమని అంబులెన్స్ తగులుతుందని వారు చెబుతున్నారు. ఇకనైనా విద్యుత్ అధికారులు పవర్ లైన్ తీగలను మరొక పోలు వేసి ప్రభుత్వ ఆసుపత్రి ముందు వేలాడుతున్న వైర్లను తగలకుండా చేయాలని ఆసుపత్రిలోని డాక్టర్స్, ఆసుపత్రి కమిటీ సభ్యులు, ప్రజలు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలోని ఎనిమిదవ వార్డు లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఆదివారం 2006-07 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ హాజరయ్యారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఇ ప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినటువంటి పుష్పలత, రమాదేవి, 2006-07 విద్యార్థుల ఉపాధ్యాయులు అయినటువంటి నాగేంద్రప్ప, శ్రీ హనుమంతరాయ, శ్రీ లింగయ్య హాజరయ్యారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా 10వ తరగతి, కళాశాల లో చదివిన విద్యార్థులు ఈ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు కానీ మొట్ట మొదటి సారిగా 2006-07వ సం "పూర్వ విద్యార్థులు(7వ తరగతి), ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివిన విద్యార్థులు సమావేశం కావడం హర్షించదగ్గ విషయంగా పేర్కొనవచ్చు. అనంతరం ఈ సందర్భంగా గతంలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు అదే విధంగా ప్రస్తుత ఉపాధ్యాయులను అందరిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ వార్డులోని పాఠశాలకు 4 కుర్చీలను, పాఠశాలలో చదివే 106 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను, పెన్సిళ్లను పూర్వ విద్యార్థులు తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అంభిక, అంజలి, పల్లవి, చంద్రిక, చిన్ని, నాగమణి, ఓబన్న, నరేష్, అనుశ్రీ, అశ్విని, మనోజ్,నవీన్, హరి పాఠశాల సిబ్బంది తదితరులు... పాల్గొన్నారు.


సర్వే నెంబర్ 24 (1బి)లో..

# హైకోర్టు ఆదేశాలు ధిక్కరణ!

▸▸ మొదటి పేజీ తరువాయి



ఇచ్చిన ఆదేశాలను కాదని కొందరు రాజకీయ అండదండలతో ఆ విలువైన భూమిని కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని, కాజేతలో భాగంగానే టిప్పర్లతో మట్టి తోలుతూ భూమి చదును చేసే ప్రయత్నాలు చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. గతంలో కూడా గత ప్రభుత్వం వీరికి అనుకూలంగా జాయింట్ కలెక్టర్ తరపున మంతనాలు జరిపినప్పటికీ ప్రస్తుతం వీరికి విరుద్ధంగా ఆ భూమిని ఎవరో ఆక్రమించే ప్రయత్నం చేస్తుంటే మౌనంగా ఉండడం



హైకోర్టు జారీ చేసిన స్టేటస్కో వివరాలు ..

వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ముఖ్య ప్రజా ప్రతినిధులు చొరవ చూపి బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని వారు కోరుకుంటున్నారు.

# రోడ్లు, డ్రైనేజీలు "మాయం"!!

▸▸ మొదటి పేజీ తరువాయి

అక్కడ రోడ్లు డ్రైనేజీ వేయకుండా వేసినట్లుగా రూ. ఆరు లక్షలకు పైగా బిల్లులు చేసుకున్న ఆ తెలుగు తమ్ముడు ఎవరప్పా పరిశీలన చేయగా ఆ నేత చెప్పేవన్నీ శ్రీరంగనీతులు చేసేవన్నీ దగాకోరు నీతిమాలిన పనులతో ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్నారని తెలిసింది. మొన్నటి వరకు అందరి దేవుడిగా కొలవబడే కుళ్లాయి స్వామి భూ దానా ఆస్తులు ఆదాయాన్ని నెమరేసిన ఇతనీ ధన దాహం మరింత అర్రలు చాచి అక్రమ సంపాదనే ధ్యేయంగా కొందరు అధికారులను తన వశం చేసుకొని ముందుకు సాగుతున్నాడు అని తెలిసింది. అంతెందుకు ఆ ప్రాంతంలో వేసిన రోడ్డు,డ్రైనేజీలు సంబంధించిన ఓ పది ఏళ్ళ నాటి వివరాలను సేకరించినా చాలు కుప్ప తెప్పలుగా కొండంత అవినీతి వెలుగుచూసే అవకాశం ఉంది. ఈయన రోడ్లు, డ్రైనేజీ వేయకుండా వేసినట్లుగా అధికారులను బెదిరించి మరీ బిల్లులు చేసుకున్న ఆ బిల్లు నంబర్లు, ఎక్కడ? వేశాడో ఆ రోడ్లు, డ్రైనేజీలు అన్న ఆ వివరాలను మరో కథనంలో మేజర్ న్యూస్ పాఠకులకు , ఆ తెలుగు తమ్ముళ్ల అక్రమాల బాగోతంతో కూటమి పార్టీకి తెస్తున్న చెడ్డ పేరును క్లుప్తంగా వివరించే ప్రయత్నం చేస్తాము.

# లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

## కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే



**పామిడి, మేజర్ న్యూస్ :** పామిడి పట్టణంలోని స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు ఆదివారం పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంజయ్,జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు. పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాం రావు మాట్లాడుతూ కళ్ళు మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యానించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంజయ్ కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120మందిని పరీక్షించి అందులో 45మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు మానవ హక్కుల కమిషన్, పర్యావరణ పరిరక్షణ దక్షిణ భారత సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ కోశాధికారి డి. షేక్షావలి, క్లబ్ నిర్వాహకుడు ఆర్.ఎం.పి వైద్యులు గంగ శేఖర్, మార్కెటింగ్ చైర్ పర్సన్ తూర్పింటి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పత్రా నరేష్ కుమార్, సర్వీస్ చైర్ పర్సన్ మహేష్,డైరెక్టర్స్ ఏ. నాగరాజు, పత్ర రాకేష్,ప్రభాకర్ శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివ, శంకర హాస్పిటల్ సిబ్బంది మరియు లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించండి

## పశు వైద్యాధికారి శ్రీనివాస్ గుప్తా



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం నుండి వచ్చే నెల 15వ తేదీ వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది, టీం లాగా ఏర్పడి అన్ని గ్రామాల్లో ఉచితంగా తెల్ల పశువులు, నల్ల పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి ఎన్ శ్రీనివాస గుప్త, సహాయ సంచాలకులు ఏరియా పశు వైద్యశాల కళ్యాణదుర్గం వారు తెలియచేశారు. కావున రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఈ పశువులను వ్యాధుల బారీ నుండి రక్షించుకోవాల్సిందిగా తెలియజేస్తున్నామని వైద్యాధికారులు తెలియజేశారు.

# యాడికి కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలి



**యాడికి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ రైతు సమితి ఆధ్వర్యంలో గుట్టపల్లి, క్రిష్టిపాడు హెడ్ లెగ్యూటర్ కాల్వ దగ్గర జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్, తాడిపత్రి నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి అధ్వర్యములో ఆదివారం పరిశీలించి అనంతరం కాలువకు పూర్తిస్థాయిలో మీరు వదలాలని పత్రికా ముఖంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వి వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ యాడికి పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేస్తే కాలువ క్రింద దాదాపుగా 50,000 ఎకరాలు పంటలు సాగవుతాయని, యాడికి కాలువ నిర్మాణంతో పాటు పిల్ల కాలువలు కూడా పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పుష్కలంగా వర్షాలు కురవడం ప్రాజెక్టుల్లో నిండి వృధాగా సముద్రంలో కలిసి పోతున్నాయనీ, ఆ నీటిని ఒడిసిపట్టి రైతుల పంటలు సాగు చేసుకోవడానికి, నీటి మళ్ళింపు చేసేలా తగు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. తక్షణమే ఆ కాలువకు నిధులు కేటాయించి కాలవ మరమ్మతులు చేయించి చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేసేందుకు పిల్ల కాలువలు నిర్మాణం చేపడితే దాదాపుగా 40 గ్రామాలకు పైగా సాగునీటితో పాటు, త్రాగునీరు బోరుబావులు, ఊట జలాలు వృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యాడికి కాలువపై దృష్టి సారించి రైతులకి నీటిని అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము నాయకులు పత్రికా ముఖంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో తాడిపత్రి రైతు సంఘము నియోజకవర్గ అధ్యక్షులు ఆదినారాయణ, వడుగూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలారంగస్వామి, హుస్సేన్ పీరా, రంగనాయకులు, సుధాకర్ గౌడ్, ఆది రంగారెడ్డి, బద్దెల రామాంజనేయులు, ఎం రంగస్వామి, పటాన్ హాజీవలి షేక్షావలి, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ జిల్లా సమావేశం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ జిల్లా సమావేశము ఆదివారం పొట్టి శ్రీరాములు స్కూల్ లో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సమగ్ర శిక్ష ఉద్యోగుల జె ఏ సి ఉమ్మడి జిల్లా చైర్మన్ కె. విజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో 14 సంవత్సరాలుగా పార్ట్ టైం ఉద్యోగులుగా చాలీచాలని వేతనం తో పనిచేస్తున్నారు. వీరికి పార్ట్ టైమ్ అనే పదాన్ని తొలగించి స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి మినిమం టైం స్కేల్ అమలు చేయాలి పెండింగ్లో ఉన్న ఆగస్టు నెల వేతనం వెంటనే చెల్లించాలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికీ ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ట్, క్రాఫ్ట్, పి .ఈ. టి., మ్యూజిక్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవంలో బడుగు, బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** శిల లాంటి బ్రతుకులను శిల్పాలుగా మార్చే శక్తి ఒక విద్య కే ఉందని బడుగు బలహీన వర్గాల నేత స్థానికుడు బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి పేర్కొన్నారు. ఆదివారం కర్ణాటక లోని పావగడ లోయూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతుల ప్రధానోత్సవంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు మున్ముందు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. మనిషి మనుగడ సాధించాలంటే విద్య ఒక్కటే మార్గం అని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లీదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. ఆనాటి పెద్దల కష్టం మనం చేయలేమని, ప్రస్తుత సమాజంలో ఉన్నత విద్యలో రాణించి మంచి ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు. మనలో నైపుణ్యం ఎక్కడ ఉందో గ్రహించి వాటిపై శ్రద్ధ వహించి రాణించాలని పిలుపునిచ్చారు. అలాగే మన యాదవులజాతి సంస్కృతిని కాపాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సోదరులు పెద్దలు ఐ ఎస్ అధికారి సత్య భామ, బసవానంద స్వామి, గుండుమల తిప్పేస్వామి, జానపద గాయకుడు మోహన్ కుమార్ హాజరయ్యారు.

# భక్తి శ్రద్ధలతో మాల పున్నమి వేడుకలు



**ముదిగుబ్బ మేజర్ న్యూస్.** ఆదివారం మండల పరిధిలోని ఇనుములవారిపల్లి ఎస్సీ కాలనీవాసులు మాల పున్నమి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీ నుండి భక్తులు. యువతులు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలు తలపై పెట్టుకుని పురవీధులలో భక్తి నినాదాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల. మధ్య కోలాహలంగా ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతలైన గంగమ్మ, పెద్దమ్మ, నల్లాలమ్మ, సప్పలమ్మ, ధూమమ్మ, దేవతలకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, పలువురు తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో అంటువ్యాధులు, పాడి పంటలు ఆయురా రోగ్యాలు, సుఖశాంతులతో గ్రామం ఉండేలా దీవించాలం టూ ప్రతిఏటా గ్రామస్తులు వేడుకను నిర్వహించడం ఆనవాయితుగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైఎస్ఆర్ సీనియర్ నాయకుడు ఇబ్రహీం నూతన గృహప్రవేశానికి కళ్యాణదుర్గం సమన్యాయకర్త తలారి రంగయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి తలారి రంగయ్య పాల్గొన్నారు. నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజకుమార్, పట్టణ వైకాపా కన్వీనర్ సుదీర్, రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, వైకాపా నాయకులు బిక్కి హరి, షేక్షవలి, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# తగ్గేదే లే..

## ఊరూరా మద్యం గొలుసు దుకాణాలు

### అధినేత ఆదేశాలు బే ఖాతర్

గ్రామాల్లో కిరాణా దుకాణాలతో పోటీ పడుతున్న బెల్ట్ షాపులు

పట్టణంలో ఉదయాన్నే దర్శనమిస్తున్న మద్యం దుకాణాలు

మామూళ్లకు కక్కుర్తి పడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ అధినేత ఆదేశాలతో మాకేంటి, గొలుసు దుకాణాల నిర్వహణలో తగ్గేదేలే అన్న చందంగా ఉరవకొండ ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మామూళ్లకు కక్కుర్తి పడుతున్న ఎక్సైజ్ అధికారులు ఊరూరా మద్యం గొలుసు దుకాణాలకు అనుమతులు ఇచ్చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ పరిధిలోని అన్ని గ్రామాల్లో కిరాణా దుకాణాలతో మద్యం గొలుసు దుకాణాలు పోటీపడి మద్యం విక్రయాలు జరపడమే ఇందుకు నిదర్శనం. దీంతో ఉరవకుండా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం విక్రయాలు తెరచాటున నడుస్తున్నాయి. లైసెన్స్ మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆదేశాలు గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో ఎక్కడా గొలుసు దుకాణాలు ఉండకూడదన్న కూటమి ప్రభుత్వ అధినేత ఆదేశాలు సైతం ఎక్సైజ్ శాఖ అధికారులు బేఖాతరు చేస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో నాసిరకం మద్యంతో పాటు అధిక ధరలకు విక్రయాలు జరిపి ప్రజల ప్రాణాలను హరించేస్తున్నారని అప్పటి ప్రతిపక్ష తెదేపా పార్టీ వారిపై దుమ్మెత్తి పోసింది. వారితో పోల్చితే తాము తగ్గేదేలే అన్న చందంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు మద్యం అమ్మకాల్లో అవకతవకు లకు పాల్పడుతున్నారు. మమ్మల్ని ప్రశ్నించేవారు ఎవరన్న ధీమాతో మద్యం లైసెన్స్ దారులు గ్రామ గ్రామాన గొలుసు దుకాణాలను ప్రోత్సహిస్తున్నారు. బెల్టు షాపులను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో మద్యం దుకాణాల యజమానులు మమ్మల్ని అడిగేవారు లేరన్న ధోరణి ప్రదర్శించడంతో ఎక్సైజ్ పరిధిలోని ఊరువాడ అన్న తేడా లేకుండా ప్రతి చోట గొలుసు దుకాణాలు మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతున్నాయి. నెల నెల మామూళ్లకు కక్కుర్తి పడుతున్న ఎక్సైజ్ అధికారులు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణకు ద్వారాలు తెరిచేశారు. ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ కలిగిన 7మద్యం దుకాణాలు ఉన్నాయి. మండలంలోని ఆమిద్యాల గ్రామంతో కలిపి పట్టణంలో 5 మద్యం దుకాణాలు, విడపనకల్లు మండల కేంద్రంతో పాటు పాల్తూరులో ఒక్కొక్కటి చొప్పున రెండు దుకాణాల్లో మద్యం అమ్ముకునేందుకు లైసెన్స్ దారులు అనుమతులు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో మద్యం విక్రయాలు భారీగా పెంచుకొని సొమ్ము చేసుకునేందుకు లైసెన్స్ దుకాణదారులు అడ్డదారుల్లో ఊరువాడ గొలుసు దుకాణాలకు తలుపులు తీశారు. ఈ క్రమంలో పుట్టగొడుగులను మించి దాదాపు ప్రతి గ్రామంలో బెల్ట్ దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. అన్నిచోట్ల గొలుసు దుకాణాల నిర్వాహకులు నుంచి లైసెన్స్ దారులు ముందస్తుగా నచ్చిన కాటికి అడ్వాన్సులు తీసుకొని వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. ఎక్సైజ్ పరిధిలో ఉరవకొండ మండలంలోని షేక్షాన్నిపల్లి, కోనాపురం, చిన్న ముష్టూర్, నేరమెట్ల, రాకెట్ల, నింబగల్, మోపిడి, విడపనకల్లు మండల పరిధిలో కొత్తకోట, హావలిగి, చీకలగురికి, గడేకల్, డోనేకల్, కొరకముక్కల, కొట్టాలపల్లి, వేల్పుమడుగు తదితర గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదు. బెల్ట్ షాపుల నిర్వాహకులు అడ్మిరల్ బాటిల్ పైన రూ.20లు, చీప్ లిక్కర్లపై రూ.10లు చొప్పున అదనంగా దోచేస్తూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల జీవితాలను చిద్రం చేస్తున్నారు. మామూళ్ల మత్తుకు అలవాటు పడిన అబ్కారీ అధికారులు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేస్తున్నారన్న విమర్శలు అధికార పార్టీ నాయకులనుంచే వ్యక్తం అవుతున్నాయి. లైసెన్స్ మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే తెలుసుకోవాలన్నది ఎక్సైజ్ శాఖ నిబంధన. అయితే సమయపాలనతో మాకేంటి అన్న ధోరణితో లైసెన్స్ మద్యం దుకాణాలు ఉదయం 8 గంటలకే దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో బెల్టు నిర్వాహకులు రాత్రి పగలు, వేళ, పాల తేడా లేకుండా మద్యం విక్రయాలు జరపడంతో గ్రామాల్లోని మహిళలు అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను నియంత్రించి, లైసెన్స్ మద్యం దుకాణాలు సమయపాలన పాటించే విధంగా ఎక్సైజ్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తాగడానికి నీళ్లు లేవు..!




## పట్టించుకునే నాయకులు, పంచాయతీ అధికారులు కరువు

**పరిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ప్రశాంతినగర్ సీతారాంపురం ఇందిరమ్మ కాలనీ మరికొన్ని ఏరియాలో తాగడానికి, నీళ్లు లేవని స్థానికులు రోడ్డు మీదకు వచ్చి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే బాలింతలు, గర్భిణీ లు, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది కూడా ఎక్కువగా మహిళలే ఉంటారు, అలాంటి చోట పదిహేను రోజుల నుండి నీరు రాక ట్యాంకర్ల ద్వారా నీళ్లు కొనుగోలు చేస్తున్నారు, మసీదుకు నీళ్లు లేవు, కాలనిలో దాదాపు నూట యాభై ఇళ్లకు నీళ్లు రావట్లేదు, పంచాయితీ కార్యదర్శి కి ఎన్నిసార్లు సమస్య చెప్పిన పట్టించుకోడు, మన స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా గ్రామంలో నెలకొన్న సమస్యల పట్ల అదే నిర్లక్ష్య ధోరణి కొనసాగిస్తున్నారు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో జేబులు నింపుకునే వాళ్ళని కాకుండా గ్రామ అభివృద్ధిని అకాంక్షించే మంచి వాళ్ళని ఎన్నుకోండి. మనం స్థానిక ప్రజా ప్రతినిధులను ఎన్నుకొన్నది ఐదేళ్ల మంచి పాలన అందిస్తారని, గ్రామంలో నెలకొన్న సమస్యలు పునరావృత్రం కాకుండా శాశ్వత పరిష్కారం చూపి నిబద్ధతతో పనిచేస్తారని గెలిపించింది.. కానీ ఇక్కడ ప్రభుత్వం మారిపోయిందని సంపాదించుకోవడానికి మార్గాలు ఉండవని వార్డు ప్రజలను వార్డు సమస్యలను పూర్తిగా పక్కన పెట్టేసి వార్డు మెంబర్లు, ఎంపీటీసీ లు, సర్పంచ్, లు అందరూ గత సంవత్సరకాలంగా సైడై పోయారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు అధికారులు కూడా నాయకులు సైలెంట్ అయిపోయినప్పుడు వాళ్ల కన్నా మేమేం తక్కువ అన్నట్టుగా అటువైపే చూడడం మానేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి ప్రజలు ఆరోగ్యంగా ఉండడం ఇష్టం లేదా అని ప్రశాంతి నగర్ చెందిన ప్రజలు ఆదివారం మీడియా ముందర ఆవేదన వ్యక్తం చేశారు.

### ఆర్డిటికి ఎఫ్ సిఆర్ఎ రెన్యూవల్ కోసం

# దశలవారీగా పోరాటాలు




## జిల్లాస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పోరాటాన్ని తీసుకెళ్తాం

### జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్ డి టి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం దశల వారి పోరాటాలకు మేము సైతం సిద్ధమని జిల్లా ఎస్సీ, ఎస్టీ నాయకులు తెలియజేశారు. ఆదివారం నగరంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మేము సైతం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సి తిరుపాల్ మాట్లాడుతూ కీ.శే. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఎక్కడో స్పెయిన్ దేశం నుండి వచ్చి అనంతపురం జిల్లాలో కరువు తాండవం ఆడుతున్న సమయంలో ఆపద్బాంధవుడుగా పేద బడుగు బలహీన వర్గాలకు విద్యా,వైద్యం, ఉపాధి, ఇల్లు నిర్మాణము, మహిళా సంఘాల బలోపేతం, పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందించడం, పలు రంగాలలో ఆర్డీటీ సంస్థ ద్వారా అనేక సంవత్సరాలుగా పేద ప్రజలను ఆదుకున్నారని కొనియాడారు. అలాంటి ఆర్డిటి సంస్థ కు నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయకపోవడం చాలా బాధాకరమని, ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగేలా అనుమతులు వచ్చేంతవరకు పోరాటాలు చేపడతామని తిరుపాలు తెలియజేశారు.

ఈనెల 14 నుంచి వరకు విడతల వారీగా గ్రామాలలో, మండలాలలో, రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, శాంతియుత ర్యాలీలు, కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు లోలూరు కుళ్ళాయప్ప, సోషల్ వర్కర్ ఎం అజయ్ బాబు, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు రాచేపల్లి పాండు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నర్శంపల్లి లింగమయ్య, ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు తూముచెర్ల సాకే నర్సింహులు, ఆర్డిటి పరిరక్షణ కమిటీ మండల కన్వీనర్ లోలూరు ఆంజనేయులు, బాలు, నరసింహ, కుళ్లాయప్ప, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం

### - కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని లేపాక్షి శ్రీ దుర్గా శ్రీ పాపనేశ్వర శ్రీ వీరభద్ర స్వాములను ఆది వారం కర్ణాటక హైకోర్టు సీనియర్ న్యాయ మూర్తి జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ ఆల యాన్ని సందర్శిం చారు. ఆయనకు ఆలయ అర్చకులు దేవతలకు దర్శిం చుకున్న అనంతరం తీర్థ ప్రసాదలు ప్రత్యేక పూజలు వారికి అందించారు. అలాగే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రఖ్యా తిగాంచిన లేపాక్షి ఆలయంలో శిల్ప సంపద అద్భుతమని వారి కొని యాడరు ఆలయంలో తైలవరణ చిత్రాలు వేలాడ స్తంభం అలాగే ఏడు శిరస్సులు నాగేంద్రుని అర్ధాంతకం ఆగిన కళ్యాణ మండపాన్ని సీతమ్మ పాదాన్ని వారు క్రుణంగా దేవాలయం గురించి వారు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్య క్రమంలో కార్య నిర్వహణ అధికారి ఎం.హెచ్ నరసిం హమూర్తి, తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, పోలీస్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుడు లక్ష్మీనారాయణకు కార్పొరేషన్ చైర్మన్‌గా ఘన సన్మానం..



మడకశిర రూరల్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని మెలవాయి పంచాయతీలో ఆదివారం రోజు మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకుడు లక్ష్మినారాయణ రాష్ట్ర వక్కలిగా కుంచిటిగా కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా..తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం పంచాయతీలోని పలు గ్రామాలలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ..పార్టీ కోసం అహనిశలు శ్రమించిన సాధారణ కార్యకర్తను అధిష్టానం గుర్తించి పదవి బాధ్యతలు అప్పగించిందని తెదేపా నాయకులు తెలిపారు అనంతరం కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. అధిష్టానం నన్ను గుర్తించి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్, మరియు మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.

## ఆర్డిటికు ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని నేడు కలెక్టరేట్ ఎదుట పొలికేక

### - భారీగా తరలి రావాలని గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ,ఎస్టీ అఖిలపక్ష నాయకుల విస్తృత ప్రచారం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని... నేడు కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక మహాధర్నా పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ ధర్నా విజయవంతం కోసం ఆదివారం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా అఖిలపక్ష కమిటీ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. అనంతపురం రూరల్ మండలం సోముల దొడ్డి, ఎన్ ఆర్ కాలనీ, చంద్రబాబు నగర్లలో సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో విస్తృతంగా తిరుగుతూ.. గ్రామాల్లో మహిళలు, ప్రజలకు ఆర్ డి టి సేవలను వివరిస్తూ.. ఆర్టిటి సేవలు నిలిచిపోతే జరగబోయే పరిస్థితులను వివరిస్తూ.. పొలికేక మహా ధర్నాకు తల్లి రావాలని పిలుపునిచ్చారు. బీసీ ఆర్ దాస్ మాట్లాడుతూ ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ అధినేత, మంత్రులు కూడా ఢిల్లీ వెళ్లి కేంద్రమంత్రి అమిత్ షాను కలసి విన్నవించిన కేంద్ర ప్రభుత్వం స్పందించలేదనీ, ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్లి కేంద్ర పెద్దలను కలిసి విన్నవించిన స్పందన లేదన్నారు.ఉమ్మడి జిల్లా వివిధ రూపాలలో నిరసనలు తెలియజేసిన కేంద్ర ప్రభుత్వం కదలలేదనీ, చివరిగా ఎస్సీ ఎస్టీ అఖిలపక్ష కమిటీ పొలికేక ద్వారా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పొలికేక వేసి ఢిల్లీకి వినపడేలా చేసి ఆర్.డి.టి ని రక్షించుకొని ఉమ్మడి జిల్లా ప్రజలకు, పిల్లల బంగారు భవిష్యత్తు అందిద్దామని పిలుపునిచ్చారు.



# నూతన కలెక్టర్ సార్..

# జిల్లా సాంఘిక సంక్షేమ శాఖపై దృష్టి పెట్టండి..

- ఆరునెలలుగా రెగ్యులర్ డిడి లేరు..రెండు డివిజన్లకు ఏఎస్‌డబ్ల్యూవో కొరత
- వసతి గృహాల పర్యవేక్షణ అంతంతమాత్రమే... పలు హాస్టళ్లకు ఇన్‌చార్జ్ వార్డెన్లతో విధులు
- జిల్లా కార్యాలయంలో సెక్షన్ ఉద్యోగుల పనితీరుపై విమర్శలు..అవినీతి ఆరోపణలు
- శాఖను ప్రక్షాళన చేసి పాలనను గాడిలో పెడరతాని కొత్త కలెక్టర్ సార్‌పైనే ఆశలు !




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రెగ్యులర్ డి.డి లేక... రెండు డివిజన్లకు ఏఎస్‌డబ్ల్యూవోలు కొరతతో పూర్తి స్థాయి పర్యవేక్షణ కొరవడి..సరైన అడ్మిస్ట్రేషన్ లేక జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో ఆరెడు నెలలుగా సమస్యల మధ్యనే ఎఫ్ఏసీ, ఇన్‌చార్జ్ అధికారులతోనే నెట్టుకురావడం జరుగుతుంది. ఈ పరిస్థితుల్లో జిల్లాలో నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్ సార్ అయినా.. జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖపైనే ప్రత్యేక దృష్టి సారించి... సమస్యలను చక్కదిద్దాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రధానంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖకు ప్రస్తుత డి.డి విధులు నిర్వహిస్తున్న కుష్బు కొఠారి బీసీ సంక్షేమశాఖకు రెగ్యులర్ డీ.డీ. ఆమెకు సాంఘిక సంక్షేమ శాఖ (ఎఫ్ఏసీ) డిడిగా బాధ్యతలు తీసుకోవడం ఇష్టలేకపోయినా... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తప్పక తీసుకోవాల్సి వచ్చింది. అయితే ఆమె బీసీ సంక్షేమ శాఖ అడ్మినిస్ట్రేషన్, వసతి గృహాలపై పర్యవేక్షణ.. మరో వైపు సాంఘిక సంక్షేమ శాఖపై పూర్తి స్థాయికి శ్రద్ద పెట్టడానికి సమయంలేక..పనిభారంతో ఒకనొక సమయంలో డి.డి బాధ్యతలను మరొక అధికారికి ఇవ్వాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు సమా చారం. అయితే శాఖలో రాష్ట్రంలో ఎవరూ రెగ్యులర్ డి.డి జిల్లాకు రాకపోవడం, జిల్లాలో ఇతర శాఖల అధికారులు డిప్యూటేషన్‌పై డి.డి బాధ్యతలను తీసుకోవడానికి ముందుకురాక పోవడంతో కుష్బు కొఠారినే డి.డిగా కొనసాగుతున్నారు. ఇక జిల్లాలో గుత్తి, ఉరవకొండ డివిజన్లకు రెగ్యులర్ ఏఎస్‌డబ్ల్యూవోలు లేకపోవడంతో కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్, తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసులే ఇన్‌చార్జ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వీరు కూడా ఒక్కొక్కొరు రెండు డివిజన్ల పరిధిలోని హాస్టళ్ల తనిఖీలు, పర్యవేక్షణ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. రెగ్యులర్ డి.డి, ఏఎస్‌డబ్ల్యూవోలు లేకపోవడంతో హాస్టళ్ల పర్యవేక్షణ, తనిఖీలు, విద్యార్థులపై నాణ్యమైన భోజనం అందిస్తున్నారా... వార్డెన్లు పనివేళల్లో హాస్టల్లో ఉంటున్నారా... విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ద కొరవడింది. ఇదే కాక జిల్లాలోని దాదాపు ఆరు హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లు లేక.. ఇన్‌చార్జ్ వార్డెన్లతోనే విధులు నిర్వహిస్తుండటంతో వార్డెన్లపై పనిభారం నెలకొంది. ఇది ఇలా ఉంటే జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయంలో వివిధ సెక్షన్ అధికారులు, ఉద్యోగుల పనితీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కార్యాలయంలో ఏళ్లతరబడి శాఖలో తిష్ట వేసిన కొందరు. అక్రమ సంపాదనకు అలవాటు పడి. శాఖ పరిధిలోని ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల అంశాల ఫైళ్లు, పదోన్నతులు, బదిలీలు సమయంలో.. వారి చెయి తడపనిదే... పనులు జరగవని ..ఏ పని జరగాలన్న...సెక్షన్ ఉద్యోగులను ప్రసన్నం చేసుకుంటేనే... పైళ్లు ముందుకెళ్తాయని బహిరంగంగానే కొందరు విమర్శలు చేస్తున్నారు. అనేక సందర్భాలల్లో తమ పనులు చేయడం లేదని.. కొందరు నాల్గొవ తరగతి ఉద్యోగులు నేరుగా జిల్లా కార్యాలయంలోకి వచ్చి అధికారులు, ఉద్యోగులతో గొడవపడిన ఘటనలు చోటు చేసుకున్నాయి. దీని బట్టి చూస్తే సాంఘిక సంక్షేమ శాఖలో అడ్మినిస్ట్రేషన్, సేవలు ఎలా అందు తున్నాయో అర్థమవుతుంది. ప్రస్తుతం జిల్లా నూతన కలెక్టర్ అనంద్ సార్ అయినా... జిల్లా సాంఘిక సంక్షేమ శాఖపై పూర్తిస్థాయి దృష్టి సారించి ఇన్‌చార్జ్‌ల స్థానంలో రెగ్యులర్ అధికారులను తీసుకువచ్చి. హాస్టళ్లపై పూర్తి స్థాయి పర్యవేక్షణ, పారదర్శకంగా సేవలు.. అడ్మినిస్ట్రేషన్ సజావుగా జరిగేలా గాడిపెడతారని ఆశిద్దాం.

## మెడికల్ కాలేజీలను, ఆరోగ్యశ్రీ పథకాలను ప్రైవేటీకరణ చేయడం దారుణం

### - వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో మన రాష్ట్రంలో ఉన్న మెడికల్ కాలేజీలను, ఆరోగ్యశ్రీని ప్రైవేటైజ్ చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం చాలా దారుణమని నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్క ప్ప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరావతి భవనాలు మీకు నచ్చినట్లు కట్టుకోవడానికి లక్ష కోట్లు అప్పులు చేస్తారు, కానీ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు మెడికల్ కాలేజీలు ఆసుపత్రులు కట్టడానికి మీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ప్రభుత్వం పై ఆయన మండిపడ్డారు. గత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఐదేళ్లు పాలనలో నాలుగు మెడికల్ కాలేజీలు కట్టించారన్నారు.వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 మొదలుపెట్టి 5 పూర్తి చేశారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగిపోయిన మెడికల్ కాలేజీ లను పున ప్రారంభించి పూర్తి చేసేది పోయి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.విద్య,, వైద్యం రాష్ట్రంలో పేద ప్రజలకు ఎంత అవసరమో తెలుసుకొని మరి జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను దేశమంతా కూడా మాట్లాడుకుంటున్నారు కానీ కూటమి ప్రభుత్వం లోని సీఎం చంద్రబాబు నాయుడు కు, మంత్రులకు,ఎమ్మెల్యేలకు కళ్ళకు కనిపించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. మంగళగిరిలో ఉన్న ఎయిమ్స్ కూడా సిద్ధార్థ మెడికల్ కాలేజీలో రెంట్ బిల్డింగ్ లో ప్రాంభమై పూర్తిస్థాయిగా ఏర్పాటు కావడానికి 9ఏళ్లు పట్టిందని, హోంమంత్రి అనిత నియోజవర్గంలో యూరియా దొరక్క రైతు ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. పవన్ కళ్యాణ్ కు ప్రజలు ఓట్లేసింది స్పెషల్ ఫ్లైట్లు ఎక్కి గాలికి తిరగడానికా? పవన్ కళ్యాణ్ ఎలక్షన్లకు ముందు మాట్లాడిన మాటలు ఇప్పుడు నీ దూకుడు ఎక్కడికి వెళ్లాయి ఇప్పుడు ఎక్కడికి వెళ్ళారు పవన్ కళ్యాణ్. గద్దనెక్కడానికి మీరు చేసిన మోసాలు ప్రజలు కూడా గమనిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు మీ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని వైఎస్ఆర్సిపి ని యోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప తెలిపారు.

## లేపాక్షిలో కుక్కల బెడద..

### కుక్క కాటుతో 7 మందికి గాయాలు

లేపాక్షి ,మేజర్ న్యూస్: లేపాక్షి మండల వ్యాప్తంగా కుక్కల బెడద తీవ్రంగా వుంది. ఏ వీధిలో చూసిన కుక్కలు కొట్లాటలు, కుక్కల అరుపులు, కేకలతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. ముఖ్యంగా ప్రధాన రహదారుల్లో కుక్కలు గుంపులుగా వచ్చి వాహనాల వెంట పరుగెడుతున్నాయి. పంట పొలాల్లో గొర్రెలు, మేక పిల్లలను సైతం వెంటాడి తినేస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక చికెన్, మటన్ సెంటర్లు వద్ద వున్న ప్రజలపై దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. లేపా క్షిలో ఆదివారం జరిగి న సంత మార్కెట్కు వచ్చిన వారిపై దాడి చేసాయి. ఇందులో సుమారు 7 మంది దాకా గాయాలు పాలై లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరిక్షలు చేసి నట్టు సిబ్బంది పేర్కొన్నారు. అధికా రులు స్పందించి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని తెలిపారు.



# మహిళలు రైళ్లు, విమానాలు నడుపుతున్నారు

**మహిళలు రాణించని రంగమే లేదు.. ఎమ్మెల్యే పరిటాల సునీత**
**మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**



రామగిరి మేజర్ న్యూస్ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు రైళ్లు, విమానాలు కూడా నడుపుతున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. తిరుపతిలో జరిగిన జాతీయ మహిళా సాధికారత సదస్సులో ఆమె పాల్గొన్నారు. తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్ లో రెండు రోజులపాటు మహిళా సాధికారతపై పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల మొదటి జాతీయ సమావేశం నిర్వహించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, సభాపతి అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి, శాసనసభ మహిళా కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరిత ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పార్లమెంటుతో పాటు రాష్ట్రాల అసెంబ్లీల నుంచి దాదాపు 250 మంది మహిళా ప్రజాప్రతినిధులు హాజరవగా.. ఇందులో ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో ఆమె ప్రత్యేకంగా భేటి అయ్యారు. పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరితో పాటు పలువురు ప్రముఖుల్నికలిసి.. ప్రత్యేకంగా ముచ్చటించారు. రాజకీయాలతో పాటు పలు అంశాల గురించి చర్చించుకుంటున్నారు. ఈసందర్భంగా సదస్సునుద్దేశించి ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఇలాంటి సమావేశాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రస్తుతం మహిళలకు రాజకీయాలతో పాటు ఇతర రంగాల్లో ఎదురవుతున్న సవాళ్ల గురించి చర్చించి.. సమస్యల పరిష్కారానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు అనుకుంటే ఏ రంగంలో అయినా రాణిస్తారన్నారు. ప్రస్తుతం ఏపీలో డ్వాక్రా సంఘాల దగ్గర నుంచి పెద్ద పెద్ద కంపెనీలకు సీఈఓలుగా ఉండి నడిపిస్తున్నారన్నారు. అయితే ఇంకా కొన్ని చోట్ల వివక్ష అనేది ఉందని.. దీనిని రూపుమాపేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.

# చేనేతల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం





**- ధర్మవరం చేనేతలకు కాంచీపురం స్టడీ టూర్ ఓ అనుభూతి**
**- చేనేత క్లస్టర్ పరిశీలించిన ధర్మవరం చేనేతలు**

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై, చేనేత, జౌళి శాఖ మంత్రి సవితమ్మ సూచనల మేరకు ధర్మవరం చేనేతలకు ఒక చారిత్రాత్మకమైన అవగాహన యాత్ర విజయవంతంగా నిర్వహించబడింది. దేశంలోనే అతి పెద్దదిగా ప్రతిష్టాత్మకంగా అమలు కానున్న ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ అభివృద్ధి దిశగా ఈ కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్ స్టడీ టూర్ ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. ఈ అధ్యయన యాత్రలో ధర్మవరం నుండి వెళ్ళిన చేనేతకారులు, కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌లో జరుగుతున్న ప్రోడక్ట్ డెవలప్మెంట్, స్కిల్ అప్గ్రేడేషన్ పద్ధతులు, ఆధునిక పరికరాల వినియోగం, కొత్త డిజైన్‌ల రూపకల్పన, మరియు మార్కెటింగ్ వ్యూహాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆధునిక మార్పులు, సాంకేతిక అభివృద్ధి, మార్కెట్ ధోరణులను తెలుసుకోవడం ద్వారా తమ నైపుణ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి చేనేతలకు ఈ టూర్ తోడ్పడనుంది. అలాగే, ఈ సందర్భంగా చేనేతలు కాంచీపురంలోని ప్రసిద్ధి పొందిన ఆలయాలను సందర్శించి, తమ ఐక్యత, క్రమశిక్షణను ప్రతిఫలింపజేసి ధర్మవరం చేనేత కార్మికులు దేశానికి ఆదర్శంగా నిలిచారు. ఈ విజయవంతమైన యాత్ర అనంతరం, మంత్రి సత్యకుమార్ యాదవ్ త్వరలోనే చేనేతలతో స్వయంగా సమావేశమై, వారి అభిప్రాయాలు, సూచనలు సేకరించి, ధర్మవరం మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ధర్మవరం చేనేతలకు చరిత్రాత్మక ప్రాధాన్యం ఉన్న ఈ అధ్యయన యాత్ర, భవిష్యత్తులో వారి జీవిత ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఒక కీలక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమం లో చేనేత %డ% జౌళి శాఖ కమీషనర్ రేఖరాని, గుంటూరు జిల్లా ఏ.డీ వనజ, శ్రీ సత్య సాయి జిల్లా ఏ.డీ రామకృష్ణ, ఏ.డీ.ఓ లు సుబ్బనాయుడు, శీనా నాయక్, రాజేశ్వరి, బీజేపీ చేనేత నాయకులు గిర్రాజు నాగేష్, నేషనల్ అవార్డు గ్రహీత డిజైనర్ నాగరాజు తో పాటూ 30 మంది ధర్మవరం చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్డిటికి అండగా నిలవాలి

**- ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేసేంతవరకు పోరాటం కొనసాగిద్దాం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆర్డిటి ద్వారా సేవలు పొందిన ఉమ్మడి జిల్లాలోని ప్రతి ఒక్కరూ .. ఈ క్లిష్ట పరిస్థితులలో అండగా నిలవాలని... కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేసేంతవరకు ఎంతటి పోరాటానికైనా సిద్ధం కావాలని జిల్లా సీనియర్ దళిత సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో సీనియర్ దళిత నాయకులు కుంటిమద్ది ఓబులేసు, కేపీ నారాయణస్వామి, చిన్న పెద్దన్నలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల నుంచి తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చెర్రోళ్ళ రామంజి, రమణ, నాగభూషణ ,అనిల్, ఆలమూరు ఓబులేసు, పకీరప్ప, ఏసు పాదం, మురళి ,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ మంత్రిని కలిసిన..

**బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య**

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ఆదివారం విజయవాడలో జరిగిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సదస్సు కార్యక్రమం లో భాగంగా ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్ల రవీంద్రా ను మర్యాదపూర్వకంగా అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణయ్య, కురుబ సాధికారక కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గంగలకుంట రమణ,మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ గాండ్ల విశాలాక్షి, కలిసారు. ఈ సందర్భంగా ఆవుల కృష్ణయ్య మంత్రితో మాట్లాడుతూ... కురుబ కులస్తులు పూజారులకు గౌరవ వేతనం కల్పించాలని ఆయనను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారని ఆవుల కృష్ణయ్య తెలిపారు.



# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాప్తాడు ఎమ్మెల్యే

**వేదపండితుల ఆశీర్వాదాలు, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరణ**
**స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**



**చెన్నేకొత్తపల్లిమేజర్ న్యూస్** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. తిరుపతి పర్యటనలో భాగంగా ఆమె తిరుమల క్షేత్రానికి వెళ్లారు. ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో లోక్ సభ స్పీకర్ బిర్లా , ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు , రఘురామ కృష్ణంరాజు తదితరులతో కలసి ప్రత్యేకంగా స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేదపండితులు ఆశీర్వచణాలు అందజేశారు. అలాగే స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ స్వామి వారిని ఎప్పుడు దర్శించుకున్నా.. మనసుకు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనించాలని ఎమ్మెల్యే సునీత కోరుకున్నారు.

# పరిశ్రమలు మౌలిక వసతుల శాఖ డైరెక్టర్‌కు ఘన సన్మానం



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పరిశ్రమలు మౌలిక వసతుల శాఖ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ కు అనంతపురంలో ఆయన స్వగ్రహంలో తెదేపా నాయకులచే ఘన సన్మానం జరిగింది. తాడిమర్రి మండల కన్వీనర్ కుచి రాము, ఉమ్మడి జిల్లాల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ మాట్లాడుతూ,. మండల%శీ% నిడిగల్లు గ్రామ నివాసి అయిన చల్లా లక్ష్మి ప్రసాద్ వంటి సమర్ధవంతమైన నాయకునికి రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా అవకాశం లభించడం తమ ప్రాంతానికే కాక, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ఆయన చేసిన సేవలు, ప్రభుత్వ పథకాల అమలులో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని కొనియాడారు. అయన నాయకత్వంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, కొత్త పెట్టుబడులు రాబట్టడానికి కూడా వీలవుతుందని ఆయన అన్నారు. అనంతరం, సత్కార గ్రహీత శ్రీ. చల్లా లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ, తనను సత్కరించిన . కుచి రాము , గోనుగుంట్ల భూషణ్, మద్దినేని రమణ తెదేపా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామని, రాష్ట్రంలో పారిశ్రామిక స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ. చల్లా లక్ష్మి ప్రసాద్‌ను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.

# గ్రామాల పరిశుభ్రత కోసం కలిసి నడుద్దాం..

**పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా పరిశుభ్రత వైపు అడుగులు వేస్తున్న రామగిరి మండల గ్రామాలు..**



**రామగిరి మేజర్ న్యూస్:** గ్రామాల పరిశుభ్రత కోసం అందరం కలిసి నడుద్దాం అని మండల టిడిపి నాయకులు వ్యాఖ్యానించారు. గత పది రోజుల నుంచి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో, పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో జెసిబి సహాయంతో కాలనీలో ఉన్న చెత్తనంతా మండల టిడిపి నాయకుల పర్యవేక్షణలో పరి శుభ్రం చేశారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో చెత్త పేరుకు పోతే ప్రజలు వ్యాధులకు గురవుతారని గ్రామాలలో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ప్రజాభివృద్ధి కోసం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నిరంతరం శ్రమిస్తూ ఉంటారు. ఈ సందర్భంగా బీసీ కాలనీ ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీత కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

## సేవా పక్షోత్సవాల కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా కార్యక్రమాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ఆదేశాల మేరకు పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సేవా పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, ఇన్చార్జి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గంగాధర్, కో కన్వీనర్లుగా వెంకటాచలం, కాచర్ల హరీష్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేదర శ్రీనివాసులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, బాలకృష్ణ, శంకర్, వడల చంద్రారెడ్డి, కళ్యాణ్, జయరాం నాయక్, వెంకటేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామజనమ్మ, లక్ష్మి పార్వతి బాయి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల జిల్లా మొదటి సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ప్రైవేటు పాఠశాల సంఘం మొట్ట మొదటి సర్వసభ్య సమావేశం ఆదివారం పట్టణం లోని వాల్మీకి స్కూల్లో నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుంచి కరస్పాండెంట్‌లు, అనంతపురం జిల్లా ఏడిపిఎస్ఎ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడు తూ ప్రైవేట్ పాఠశాలల సంఘం స్థాపించినప్పటి నుంచి ప్రైవేట్ పాఠ శాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఏ విధంగా పరిష్క రించడం జరిగిందని, భవిష్యత్తులో సంఘం ఎలా ముందుకు వెళ్లాలనే విషయం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్య క్రమంలో చాలా మంది కరస్పాండెంట్ మిత్రు లు సంఘం గురించి సంఘం చేసిన సేవలు గురించి చర్చించడం జరిగింది. అదే విధంగా కరస్పాండెంట్ మిత్రులు ఎదుర్కొం టున్న సమస్యలను కూడా ప్రస్తావించడం జరిగింది. వాటిని సానుకూలంగా పరిష్క రించడానికి సంబం ధిత అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని సంఘ నాయ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా సిఆర్ఓ కోటిరెడ్డి, రవిచంద్ర రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం గౌరవాధ్యక్షులు ముదిగుబ్బ సింగా రెడ్డి, అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి, గౌరవ సలహాదారులు శివ శంకర్, గ్రేట్ వే కృష్ణారెడ్డి,, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి , జిల్లా ఉపాధ్యక్షులు జాహ్నవి స్కూల్ భాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి సాయి గీత, జిల్లా కోశాధికారి వారాధి స్కూల్ నాయుడు, డి సి ఈ బి మెంబర్ వేణుగోపాల్ , ఉప కార్యదర్శి తలపుల విశ్వేశ్వర్ రెడ్డి, అదేవి ధంగా అనంతపురం జిల్లా ప్రైవేట్ పాఠ శాలల సంఘం నుంచి జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఉపా ధ్యక్షులు రాఘవేంద్ర , నగర అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, తాడిపత్రి డివిజన్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఉప కార్యదర్శి బాబాయ్య , కదిరి డివిజన్ నగర గౌరవ అధ్యక్షులు సలీం భాషా , అధ్య క్షులు సురేష్ కుమార్ , ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాధన స్కూల్ సాదిక్ భాషా, ఉపాధ్యక్షులు శివ శంకర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి అమర, వర్కింగ్ ప్రెసిడెంట్ అలీం భాషా, కోశాధికారి కుమార్, గౌరవ సలహాదారులు కిరణ్ , అదేవిధంగా ధర్మవరం డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేంద్ర , జిల్లా సభ్యులు సభ్యులు పాల్గొన్నారు.

## 16న పుట్టపర్తిలో జిల్లా అడహాక్ కమిటీ సమావేశం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఈనెల 16 న శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీ ఎన్జీవోస్ అసోసియే షన్ శ్రీ సత్యసాయి యూనిట్ ఒక ప్రకటన లో తెలిపింది. పట్టణంలోని ఆర్వీ జానకి రామయ్య కళ్యాణమండపం నందు ఉదయం 10 గంటలకు ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు కొరకు సమావేశం జరుగుతుందని, జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు, పెన్షనర్లు సమావేశానికి తరలిరావాలని ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు. ఆదివారం కళ్యాణమండపంలో జరిగే సమావేశాలకు సంబంధించిన ఏర్పాటను పర్యవేక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని ఉద్యోగులు, కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, సమావేశాన్ని జయప్రదం చేయాలని పుట్టపర్తి తాలూకా అధ్యక్షులు లింగా రామ్మోహన్ పేర్కొన్నారు.

## జయప్పకు ఘన సన్మానం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల తెలు గుదేశం పార్టీ మాజీ కన్వీనర్ లేపాక్షి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ప్రస్తుత మండల కోఆర్డినేటర్ అయిన జయప్ప కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం అయిన సందర్భంగా ఆదివారం లేపాక్షి గ్రామానికి చెందిన పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరం తరం కృషి చేయినం దుకు గాను హిందూ పురం నియోజకవర్గ శాసన సభ్యులు నంద మూరి బాలకృష్ణ, టీడీపీ యువ నాయ కులు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## స్టేట్ డైరెక్టర్ మనోహర్ నాయుడుకు అభినందనలు



కదిరి, మేజర్ న్యూస్ :టిడిపి నాయకుడు బండారు మనోహర్ నాయుడు ఆంధ్ర ప్రదేశ్ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమి తులైన సందర్భంగా ఆదివారం పట్టణం లోని ఆయన స్వగ్ర హంలో టీచర్స్ అసోసియేషన్ నాయకులు చింతా నాగరాజు , బండారు గంగాధర్ , కొయ్య శేఖర్ , నారాయణ లు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మనో హర్ నాయుడు మాట్లాడు తూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి , ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి , శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు. కమ్మవారిలో కూడా నిరుపేదలు చాలామంది ఉన్నారని కమ్మ కార్పొరేషన్ ద్వారా అలాంటివారికి సహాయ సహకారం అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

## డీవిడీబిఎస్ చిన్మయ విద్యాలయంలో భగవద్గీత పఠన పోటీలు

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని డీవిడీబిఎస్ చిన్మయ విద్యాలయ ఆవరణంలో చిన్మయ మిషన్ హిందూపురం వారు ప్రతి సంవత్సరం భగవద్గీత పోటీలు నిర్వహిస్తారు, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీత పట్టణ పోటీలను నిర్వహించారు. చిన్మయ విద్యాలయం నందు దాదాపు 19 పాఠశాలల నుండి ఈ అంతర పాఠశాలల భగవద్గీత పోటీలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉన్నదనీ. ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మన సనాతన ధర్మాన్ని కాపాడుతున్న విద్యాలయాల మేనేజ్మెంట్ వారందరికీ చిన్మయ మిషన్, హిందూపురం వారు , డివిడిబియస్ చిన్మయ విద్యాలయ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాతా జీ సుభదానంద, చిన్మయ మిషన్ ప్రెసిడెంట్ మల్లికార్జున , మిషన్ వైస్ ప్రెసిడెంట్ మంజులమ్మ , సెక్రెటరీ పి రఘునందన్ గుప్తా , మిషన్ ట్రెజరర్ ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాస మూర్తి , విద్యాలయ కరస్పాండెంట్ డి. ఎల్. భీమరాజు , మిషన్ కమిటీ మెంబర్ బిందు , మిషన్ జాయింట్ సెక్రెటరీ గంగాధర్ , విద్యాలయ ప్రిన్సిపాల్ సరళ , హరిహర విద్యాలయ హెడ్మిస్ట్రెస్ ఉషశ్రీ , న్యాయ నిర్ణేతలు, తల్లిదండ్రులు, విద్యాలయ చిన్మయ బృందం , చిన్నారులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.



## అర్హత ఉన్న ప్రతి డ్రైవర్‌కు పథకం వర్తింప చేయాలి
### – యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ



మ డకశిర మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయల అందజేత పథకాన్ని అర్హత ఉన్న ప్రతి డ్రైవర్ కు వర్తింప చేయాలని సింహగిరి ఫోర్ వీలర్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్ కూటమి ప్రభుత్వాని కి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల హామీలలో భాగంగా సీఎం చంద్రబాబు నాయుడు లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన ప్రతి డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలను అందిస్తానన్నారు. కానీ ప్రస్తుతం సొంత ఆటోలు టాక్సీలు ఉన్న డ్రైవర్లకు మాత్రమే పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. కాబట్టి సొంత వాహనాలు ఉన్న వారికి కాకుండా అద్దెకు తీసుకుని నడుపుతున్న డ్రైవర్లకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని యూనియన్ తరపున ఆయన కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా హరి ప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసి రాష్ట్ర ప్రతినిధుల సభ గుంటూరులో జరిగిన అనంతరం తీసు కున్న(తీర్మానం) నిర్ణయాల ప్రకారం సత్య సాయి జిల్లా కదిరికి చెందిన ఆర్. హరిప్రసాద్ ను ఆంధ్ర ప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి గా(రాయలసీమ)నుండి నియమించారు. రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు మూడు సంవత్సరాల కాలం కొనసాగుతారని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు పేర్కొన్నారు. ఈ సందర్భం గా మంగలి మహాసభ జాతీయ కార్యదర్శి ఆర్ హరిప్రసాద్ మంగలి , నాపై నమ్మ కంతో రాష్ట్రంలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ మంగళ కులస్తులకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రాజకీయ రంగాలలో జనా నిష్పత్తి ప్రకారం మన వాటా కోసం రాబోయే రోజుల్లో బీసీ జనాభా ఎంత ముందు రిజ ర్వేషన్ శాతం అంతా వాటా కోసం పోరాడు తానని తెలియజేశారు.



## వైయస్సార్సీపి సోషల్ మీడియా మండల అధ్యక్షుడిగా గంగాధర్




ముదిగుబ్బ మేజర్ న్యూస్. వైయస్సార్సీపి మండల సోషల్ మీడి యా అధ్యక్షునిగా సాగే గంగాధర్ నియామకం. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆశీస్సులతో తనకు లభించిన పదవిని సద్వినియోగం చేసుకుంటూ. పార్టీ అభివృద్ధికి పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా గంగాధర్ తెలిపారు.

## పూర్వ విద్యార్థులు కలయిక



ఓబుల దేవర చెరువు,, మేజర్ న్యూస్,, మండల పరిధిలోని మిట్టపల్లి జెడ్పి హైస్కూల్ ఆవర ణంలో ఆదివారం 1988 1989, సంవ త్సరంలో పదవ తరగతికి చదివిన పూర్వ విద్యార్థులు, వారు చదివి నేర్పిన గురువులకు గౌరవ ,మర్యాదలతో సత్కరించారు. పూర్వ విద్యార్థుల కలయిక అందంగా ఉందని గురువులు, విద్యార్థులు, పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఆనందంగ పూర్వ విద్యార్థుల కలయిక నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు, నాగరాజు రావు, సత్యనారాయణ, కొండారెడ్డి, ఆంజనేయులు, అలాగే స్కూల్ కెమిక అభివృద్ధి కమిటీ సభ్యులు, రుద్రం గోవిందరెడ్డి, నారాయణ, శంకర తోపాటు పూర్వపు విద్యార్థులు, ఇదే భాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాల్రెడ్డి, తిప్పన్న, శంకర్ రెడ్డి, పద్మావతి, గంగాద్రి, వెంకట నాయుడు ఉన్నారు.

## ఘనంగా బోనాల జాతర



ఓబుళదేవరచెరువు: న్యూస్,, ఓడిసి, ఆకుతో టపల్లి, గౌనిపల్లి ఎస్సి కాలనీలలో ఆది వారం మహాలయ పౌర్ణమి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామదేవత ఆలయం వరకు ప్రత్యేక వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది. గ్రామదేవత గంగమ్మకు మహిళలలు భక్తిశ్రద్ధలతో జ్యోతులు బోనాలలు సమర్పించి, గ్రామదేవత గంగమ్మను నూతన వస్త్రాలు, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఇలా ప్రతి ఏడాది మహాలయ పౌర్ణమి వేడుకలు నిర్వహించడంతో గ్రామ దేవత గంగమ్మ ఆశీస్సులతో కాలనీ ప్రజలు ఆయుర ఆరోగ్యాలు సిద్ధిస్తాయని కాలనీ వాసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రత్యేక విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే

శింగనమల,మేజర్ న్యూస్ :మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో తిరుపతిలో 2 రోజుల పాటు జరుగుచున్న మహిళా సాధికారత పై పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల సమావేశం జరిగింది. మొదటి రోజు జరిగిన సమావేశంలో లోకసభ స్పీకర్ ఓం బిర్లా,రాజ్యసభ డిప్యూటీ చైర్ పర్సన్ హరివాన్ష్ నారాయణ్ సింగ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మహిళా సాధికారత కమిటీ పార్లమెంట్ చైర్మన్ పురందరేశ్వరి, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు,మంత్రులు పయ్యావుల కేశవ్,అనగాని సత్యప్రసాద్ ,పార్లమెంటరీ మరియు శాసనసభ కమిటీల సభ్యులతో కలసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.



# వైసిపిని వీడి తెదేపాలో చేరికలు

## - పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర మేజర్ న్యూస్: గుడిబండ మండలం తాళికె ర పంచాయతీ బీటి పల్లి గ్రామానికి చెందిన 40 కుటుంబాలు వైసీపీని వీడి తెదేపా లో చేరారు. స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదే పా కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా పార్టీ లోకి వారు చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు ఆయన పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన నాయకులు మాట్లాడుతూ,మడకశిర నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పే స్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గం శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను మెచ్చి పార్టీలోకి చేరామన్నారు. గత ఐదు సంవత్సరాలలో రైతులకు సాగునీరు అందిస్తానని చెప్పిన స్థానిక వైసీపీ మాజీఎమ్మెల్యే, చెరువులకు చుక్క నీరు కూడా ఇవ్వలేకపోయారని, జగన్ మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేయడం వల్ల వైసిపి పార్టీలో ఉండలేక తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండాలని నిర్ణయించుకొని టిడిపిలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కన్వీనర్లు లక్ష్మీ నరసప్ప, తిప్పేస్వామి, నాగరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, హనుమంతే గౌడ్, రంగస్వామి, గోవిందప్ప, ప్రసన్నకుమార్ భోజరాజు, హరీష్ ఆనందప్ప,, ఈరన్న, చిత్తప్ప , కరియన్న, శివ, పాల్గొన్నారు.



### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అల్యూమినియం వస్తువులను

# ఎత్తుకెళ్లేందుకు దొంగ విఫలయత్నం

## - పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది - చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

## - పనులు చేస్తున్న ఇంజనీరింగ్ అధికారులు కనీస పర్యవేక్షణ కరువు

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అల్యూమినియం వస్తువులను యదేచ్ఛగా ఎత్తుకెళ్లేందుకు ఓ దొంగ విఫలయత్నం చేశాడు. ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో ఏకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగానికి అనుబంధంగా నూతనంగా నిర్మిస్తున్న ఓ భవనంలో ఉన్న అత్యంత విలువైన అల్యూమినియం వస్తువులను తన భార్యకు చికిత్స చేయించేందుకు వచ్చిన వ్యక్తి ఏకంగా వాటిని ఎత్తుకెళ్లేందుకు మూట కట్టాడు. దీంతో గమనించిన స్థానిక సెక్యూరిటీ సిబ్బంది శివయ్య శివారెడ్డిలో అతనిని కేకలు వేయగా అక్కడి నుంచి పారిపోయాడు.



**పర్యవేక్షణ గాలికి వదిలేసారని విమర్శలు**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న భవంతి సముదాయానికి సంబంధించి మరమ్మతులు చేస్తున్న విభాగంలో ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా అత్యంత విలువైన వస్తువులను పడి వేయడంపై తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీస పర్యవేక్షణ లేకుండా ఆసుపత్రి పరిధిలో ఉన్న అనేక విలువైన వస్తువులను ఇలా ఇష్టానుసారంగా పడవేయడంపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారి పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారని ఆసుపత్రి వ్యవహారం పట్టించుకునే నాథులే కరువయ్యారంటూ తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీసం అధికారులు తమ కార్యాలయం వదిలి ఒక్క విభాగాన్ని కూడా పర్యవేక్షించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రస్తుతం ఆసుపత్రి పరిధిలో కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు నిత్యం పర్యవేక్షించాల్సిన సదరు ఇంజనీరింగ్ విభాగం అధికారులు కూడా ప్రభుత్వ సొమ్ము అని ఎత్తుకెళ్లిన పట్టించుకునే దిక్కు ఉండాలని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సదరు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## జిల్లా అంతటా పర్యటించి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తా..

### - శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని మండలాలలో పర్యటించి పరిస్థితులను పూర్తిగా తెలుసుకున్న తర్వాత ప్రణాళిక బద్ధంగా పనిచేస్తానని నూతన ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలు, మహిళల రక్షణ, సైబర్ క్రైమ్ తో పాటు శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన పరిస్థితులను తెలుసుకుంటానన్నారు. జిల్లాలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయి, ఎక్కడ దృష్టి సారించాలి అనే అంశాలపై ప్రతి పోలీస్ స్టేషన్ ను పరిశీలించి అక్కడ పరిస్థితులను అవగాహన చేసుకున్న తర్వాత, ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తానన్నారు. జిల్లా ప్రజల సహకారంతో శాంతిభద్రతలను కాపాడుతానన్నారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఎస్పీ రత్న తోపాటు జిల్లాలోని పలువురు డిఎస్పీ లు, సిఐలు, ఎస్సైలు నూతన ఎస్పీకి పుష్ప గుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. అంతకు మునుపు ఎస్పీ కార్యాలయంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య ఎస్పీ బాధ్యతలు స్వీకరించగా, స్పెషల్ పార్టీ పోలీసులు గౌరవ వందనంతో ఆహ్వానం పలికారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# దేశవ్యాప్తంగా ఉన్న యూనియన్ ఏపీయూడబ్ల్యూజే ఒక్కటే!

- ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలి
- ఏపీయుడబ్ల్యూజే డివిజన్ సమావేశంలో పలువురు నేతలు





**ముదిగుబ్బ మేజర్ న్యూస్:** భారతదేశవ్యాప్తంగా వ్యాపించిన అతిపెద్ద యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని అటువంటి యూనియన్ లో మనమందరం ఉండడం మన అదృష్టమని ఐకమత్యంతో మనమందరం సమిష్టిగా తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రతి ఒక్కరూ మదుకు రావాలని ఏపీయూడబ్ల్యూజే నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన ముదిగుబ్బ ఆర్టిటీ ఫీల్డ్ ఆఫీసు నందు ఏపీయూడబ్ల్యూజే మూడవ ధర్మవరం రెవెన్యూ డివిజన్ సమావేశం నిర్వహించారు. ఈ జిల్లా సహాయ కార్యదర్శి మదనాపు రామాంజనేయులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు జీవి నారాయణ, డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్ చౌదరి, జిల్లా నాయకులు పీఎం ప్రసాద్, జయనందన్ రెడ్డి, గోల్డ్ ప్రసాద్, పామాల నాగేంద్ర తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మండలంలో నెలకొన్న పాత్రికేయుల సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. మండలంలో ఇంటి పట్టాలు, పాత్రికేయుల పిల్లలకు 50 శాతం సబ్సిడీపై విద్యా బోధన వంటి సమస్యలను స్థానిక పాత్రికేయులు సమావేశంలో ప్రస్తావించగా అందరం కలిసికట్టుగా ఈ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడానికి ఈ సమావేశంలో తీర్మానం చేశారు.

**ముదిగుబ్బ మండల ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటు ..**

ఏపీయూడబ్ల్యూజే ముదిగుబ్బ మండల శాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడు స్థానానికి ముగ్గురు పోటీ పడగా ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. ఎన్నికల ఇన్చార్జిగా మదనాపు రామాంజనేయులు వ్యవహరించారు స్టేట్ కౌన్సిల్ మెంబర్ జీవి నారాయణ, ధర్మవరం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జానపాటి మోహన్, జాంపుల అజయ్ చౌదరి, జిల్లా ఉపాధ్యక్షులు జయానందన్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కోశాధికారి రాంప్రసాద్, జిల్లా ఎలక్ట్రానిక్ ఉపాధ్యక్షులు పీఎం ప్రసాద్, జిల్లా ఎలక్ట్రానిక్ కార్యవర్గ సభ్యులు పామాల నాగేంద్ర,ధర్మవరం డివిజన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తాడిమర్రి వీరనారప్ప,గోల్డ్ ప్రసాద్, సహాయకార్యదర్శులు కుతుబుద్దీన్,ఆదినారాయణ, చింతరమణ, కార్యవర్గ సభ్యులు బత్తలపల్లి శ్రీనివాసులు, దొడ్డప్ప ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో 13 మంది పాత్రికేయులు ఉండగా ఎం వెంకట నాయుడుకు 6 ఓట్లు, సూర్యనారాయణకు 5 ఓట్లు, రఘు కు 2 ఓట్లు వచ్చాయి. దీంతో వెంకట నాయుడు (భూమి నాయుడు) ను మండల శాఖ అధ్యక్షులుగా ఎన్నిక కాగా మిగిలిన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది.

**నూతన కార్యవర్గం ఇదే..**

ముదిగుబ్బ మండల శాఖ అధ్యక్షులుగా ఏం. వెంకటనాయుడు,గౌరవ అధ్యక్షులుగాసూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పూల రాజేష్, ప్రధాన కార్యదర్శిగా రఘు ,ట్రెజరర్ గా నరసింహారెడ్డి ,సహాయ కార్యదర్శులుగా సిద్దయ్య నరేష్ లను ఎన్నుకున్నారు.అంతకుమునుపు డివిజన్ ఉపాధ్యక్షులుగా ముదిగుబ్బ నుండి మల్లికార్జున ను, డివిజన్ కార్యవర్గ సభ్యునిగా మొహమ్మద్ అలీని ఎంపిక చేశారు.

# సూపర్ సిక్స్ టోర్నీ విజేత ఆర్డిటి జట్టు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్లో గత రెండు రోజులుగా జరిగిన సూపర్ సిక్స్ టోర్నీలో కణేకల్ ఆర్డిటి జట్టు విజయం సాధించింది. మొత్తం 16 జట్లు టోర్నీలో పాల్గొనగా, ఫైనల్ కు కణేకల్ ఆర్డిటి జట్టు, హనకనహల్ జట్టు చేరుకొన్నాయి. ఫైనల్ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన ఆర్డిటి జట్టు 63 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన హనకానహల్ జట్టు కేవలం 38 పరుగులు మాత్రమే సాధించి 26 పరుగులు తేడాతో పరాజయం చెందింది. టోర్నీ ముగింపుకు చెరువు సంఘము అధ్యక్షులు బిటి రమేష్, టీడీపీ పట్టణ అధ్యక్షులు అనిల్, హాస్పిటల్ కమిటీ సభ్యులు కురుబ నాగరాజు, సీనియర్ క్రీడాకారులు పురుషోత్తం, గోవర్ధన్, షేక్ ఫజల్, అహమ్మద్, లు హాజరై విజేత ఆర్డిటి జట్టుకు రూ. 10వేలు ప్రైజ్ మనీతో పాటు షీల్డ్ ను, రన్నర్స్ కు రూ. 5వేలతో పాటు కప్ ను అందచేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అల్తాఫ్, తిప్పేస్వామి, కోరి ప్రకాష్, కురుబ నితీష్, సాయి రెడ్డి, బసవరాజు, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ చిత్రం

# ఓజి బాక్స్ ఆఫీస్ దద్దరిల్లి పోవాలన్న అభిమానులు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు ఆదివారం కళ్యాణదుర్గం పట్టణంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ సినిమా విడుదల కాబోతున్న సందర్భంగా 20వ తేది నుండి పండుగ వాతావరణం ఉండాలని సమావేశంలో పేర్కొన్నారు. 20వ తారీకు నుండి చిత్రం విడుదలయ్యే వరకు వరుసగా కార్యక్రమాలు ఉండబోతున్నాయన్నారు. ఈ చిత్రం పవన్ కళ్యాణ్ అభిమానులకు నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, పవన్ యాదవ్, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## రేపు మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినం

- పూలదండలు బొకేలు ఎవరూ తేవద్దు
- వ్యక్తిగత సన్మానాల కంటే సమాజసేవ మిన్న
- మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈ నెల 16వ తేదీన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా మంత్రివర్యులు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రివర్యులను కలుసుకోబోయే కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ధర్మవరం నియోజకవర్గ ప్రజలు పూలదండలు, పుష్పగుచ్చాలు, శాలువాలు, బొకేలు వంటి వాటిని తీసుకురావద్దని ఆయన కోరారు. వాటికి బదులుగా నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, టవాళ్లు, బెడ్‌షీట్లు వంటి సామగ్రిని తీసుకురావాలని మంత్రివర్యులు సూచించారని హరీష్ బాబు తెలిపారు. మంత్రివర్యులు పేర్కొన్నదేమిటంటే %-%విద్యాభ్యాసం కొనసాగిస్తున్న అనాథ పిల్లలకు నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు ఉపయోగపడతాయి. వృద్ధాశ్రమాలలో ఉన్న వృద్ధులకు టవాళ్లు, బెడ్‌షీట్లు అందించడం ద్వారా వారికి ఉపయుక్తమవుతుంది. వ్యక్తిగత సన్మానం కంటే సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చేయడం గొప్పదని మంత్రివర్యులు అభిప్రాయపడ్డారని హరీష్ బాబు అన్నారు. మంత్రి సూచనల మేరకు ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తున్నానని హరీష్ బాబు పేర్కొన్నారు.

## నేటి నుంచి మెగా రక్తదాన శిబిరం

**మంత్రి సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా...**

**-సత్యన్నసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణతో ఏర్పడిన సత్యన్నసేన అనేక సేవా కార్యక్రమాలను చేపట్టుతూ ప్రజాసేవలో ముందంజలో కొనసాగుతోంది. ఈ నెల 16వ తేదీన మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని, ధర్మవరం పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంలో భాగంగా, సెప్టెంబర్ 15వ తేదీన సోమవారం ఉదయం 10 గంటల నుండి ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు సత్యన్నసేన ప్రతినిధులు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ శిబిరంలో వందలాది మంది ప్రజలు, కార్యకర్తలు, యువతీ యువకులు పాల్గొని రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం అనేది ప్రాణదానం అన్న భావనతో ప్రతి ఒక్కరు ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తాడిమర్రి మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం జరగనుంది. మండల పరిషత్ అధికారి వెంకట రంగ రావు అధ్యర్యంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండలస్థాయి అధికారులు హాజరు కానున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ప్రజా సమస్యలైన తాగునీరు, విద్యుత్ సరఫరా, రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించే అవకాశం ఉంది. గత సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యల పరిష్కారంలో అధికారులు ఎంతవరకు కృషి చేశారన్న దానిపై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరగనుంది.,

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని యర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అదే గ్రామ నివాసి ఆర్ఎంపి డాక్టర్ కెయమ్ జయచంద్ర తన వంతు సహాయంగా ఐదువేల రూపాయలు సహాయంను ఆదివారం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. డాక్టర్ జయచంద్రకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివలింగప్ప, గుంతకల్లు యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరించాలని నేడు ర్యాలీ

### - ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా, మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మీదేవి



అనంతపురం, మేజర్ న్యూస్ : ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఈనెల 15వ తేదీ తలపెట్టిన ర్యాలీ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ మరియు మండల దివ్యాంగ సమాఖ్య సభ్యులు తరలిరావాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మీదేవి పిలుపునిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డిటి సంస్థ చేస్తున్న సేవలను అడ్డుకోవడం వలన ఎంతోమంది దివ్యాంగుల బ్రతుకుల కుటుంబాలు చిద్రమయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా బుద్ధి మాంద్యత, మాట వినికిడి లోపం గల పిల్లల స్కూల్లను మూసివేసే విధంగా ఆర్డీటీ ప్రయత్నిస్తోంది. దీనివల్ల ఎంతోమంది పిల్లలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ఈనెల 15వ తేదీ సోమవారం రోజున ఆర్ట్స్ కాలేజీ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున అన్ని దివ్యాంగ సంఘాల నాయకులు , కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, అనంత, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సాకే ఆంజనేయులు, షఫీ, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్, మరియు ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరితోపాటు ఆర్డీటీ పరిరక్షణ అఖిలపక్ష కమిటీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనడం జరుగుతుంది.

## అనారోగ్యంతో వున్న డ్రైవర్‌కు ఇతర డ్యూటిలు చేయాలని ఉత్తర్వులు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి డిపో నందు కిడ్నీ,ఊపిరితిత్తులు,షుగర్ వ్యాధి లతో బాధపడుచున్న ఎం. శ్రీరాములు అనే డ్రైవ ర్ గత కొద్ది నెలలుగా డ్రైవర్ ఉద్యోగం చేయ లేక, జీతం రాలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడినాడు. ఈ విషయం లో నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుపి.వి.రమణారెడ్డి, ప్రదాన కార్య దర్శి వై.శ్రీనివాస రావులు ఈ విష యాన్ని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టరు ద్వారకా తిరుమల రావు దృష్టికి తీసుకు వెళ్ళి, శ్రీరాములు కు 6 నెలల కాలం పాటు డ్రైవర్ గా కాకుండా కదిరి బస్టాండు నందు కంట్రోలర్ గా ఇతర డ్యూటిలు చేయుటకు ఆదివారం ఉత్తర్వులు మంజూరు చేయిం చారు. ఈ ఉత్తర్వు లను రాష్ట్ర ఉపాధ్య క్షుడు ఎన్.వి.రమణ, శ్రీరాములకు, కదిరి డిపో నందు కార్గో ఆఫీసు వద్ద అందజే శారు. తనకు ఇతర డ్యూటిలకు అనుమ తించి తన జీవితము కాపాడిన ఎన్.ఎం. యు.ఎ నాయకులు శ్రీరాములు ధన్యవా దములు తెలిపారు. అనారోగ్యం తో వున్న ఉద్యోగులకు అండగా వుండేది మజ్దూర్ యూనియనే అని హరిమోహన్ తెలి పారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు రామకృష్ణ, సెక్రటరీ బైరిశెట్టి, నాయకులు హరిమోహన్, రామచంద్ర, సురేంద్ర రెడ్డి, అశ్వర్థమయ్య, శ్రీనివాసులు తదిత రులు పాల్గొన్నారు.

## సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు

### - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర కేంద్ర ప్రభు త్వాలు కార్మికుల పట్ల అలచివేత ధోరణి తో వ్యవ హా రిస్తున్నా యని ఆరోపించారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ ఉద్యో గుల పట్ల నిర్లక్ష్యంగా వివరిస్తూ మొత్తం ప్రభుత్వ రంగాలు, ప్రైవేట్ రంగాలకు అప్పజెప్పతో కాంట్రాక్ట్ అవర్ సోర్సింగ్ ఉద్యో గులు కడుపు కొడు తుందని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఉద్యోగ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఎన్జీవో హెూం లో ఏఐ టియుసి ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలుస్తున్నాయని కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్య క్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు, సురేంద్ర చౌదరి, ఆంజనే యులు, ఎఐటియుసి మున్సిపల్ యూని యన్ రాష్ట్ర కార్యదర్శి రాజేష్,ఉపకార్యదర్శి, మధునాయక్, కోశాధికారి బాబు, మున్సిపల్, యూని యన్ నాయకులు, ఆశ, అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

# రసాయనాలతో పెరుగుతున్న క్యాన్సర్

### - నేడు అంతర్జాతీయ లింఫోయా దినోత్సవం

### - డాక్టర్. విష్ణు ప్రియాంక, కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ కిమ్స్ సవీర, అనంతపురం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ అంటేనే ప్రతి ఒక్కరూ జంకుతారు. క్యాన్సర్ వస్తే మరణం తప్పా... జీవితం లేదు అని భయపడుతారు. అయితే క్యాన్సర్ మీద ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయి. వాటిని గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి మీదు ఉంది. క్యాన్సర్ అనేది ఇప్పుడు చికత్స చేయగలిన వ్యాధి, కానీ ముందస్తుగా గుర్తించాలి. అంతర్జాతీయ లింఫోమా దినోత్సవం సందర్భంగా లింఫోమా గురించి తెలుసుకుందాం. లింఫోమా.. ఒక రకమైన రక్త క్యాన్సర్. నేరుగా శోషరస గ్రంథుల వ్యవస్థ మీద ప్రభావం చూపుతుంది. శరీరంలో శోషరస గ్రంథుల పాత్ర చాలా ప్రధానమైంది. వివిధ ఇన్‌ఫెక్షన్లకు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడే బాధ్యత వీటిదే. శోషరస గ్రంథులు, శోషరస నాళం, ప్లీహం, అస్థిమజ్జ మొదలైన భాగాలకు .. శోషరస వ్యవస్థే రక్షణ కవచం. ఒక రకమైన కణాలైన లింఫోసైట్లు అసాధారణంగా పెరిగిపోవడం వల్ల ఆయా భాగాల్లో కణుతులు ఏర్పడి.. లింఫోమాకు దారితీస్తుంది. దురదృష్టవశాత్తు ఈ క్యాన్సర్ గురించి ప్రజల్లో అవగాహన తక్కువే. కానీ వ్యాధి తీవ్రత చాలా ఎక్కువ. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ప్రాణాలను కబళిస్తున్న క్యాన్సర్లలో లింఫోమా ఆరో స్థానంలో ఉంది. ఏటా ఏడు లక్షలకు పైగా కొత్త కేసులు నిర్ధారణ అవుతున్నాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇంత విశృంఖలంగా ప్రబలుతున్నా.. చాలామందికి లింఫోమా క్యాన్సర్ గురించి కానీ, వ్యాధి లక్షణాల గురించి కానీ అవగాహన ఉండటం లేదు. భారత్‌లో వేగంగా వ్యాపించే రక్త క్యాన్సర్‌లలో లింఫోమా ప్రధానమైంది. దేశంలో ఏటా తొంభైవేల వరకూ కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయి. లింఫోమాకు కచ్చితమైన కారణాలు తెలియకపోయినా.. వృద్ధాప్యం, రసాయన సంబంధమైన పరిశ్రమలలో పనిచేయడం, రసాయన వ్యర్థాలకు చేరువలో జీవించడం, కుటుంబ చరిత్ర.. తదితర అంశాలను తేలిగ్గా తీసుకోలేం. వ్యవసాయానికి వాడే పురుగుల మందులు కూడా దీనికో కారణమని అధ్యయనాలు చెబుతున్నాయి. లింఫోమా క్యాన్సర్‌లో ప్రధానంగా రెండు రకాలు ఉన్నాయి. ఒకటి.. హాడ్గ్‌కిన్ లింఫోమా. రెండు.. నాన్-హాడ్గ్‌కిన్ లింఫోమా. మొదటిదైన హాడ్గ్‌కిన్ లింఫోమా చాలా అరుదుగా వస్తుంది. లింఫోమా కేసులలో దీని వాటా 10 శాతం మాత్రమే. వ్యాధి రకాన్ని బట్టి, దశను బట్టి లింఫోమా లక్షణాలు వేర్వేరుగా ఉంటాయి. .అయితే కొన్ని లక్షణాలు మాత్రం హాడ్గ్‌కిన్ లింఫోమా ఎక్కువగా పిల్లల్లో చూస్తాం.

లింఫోమా లక్షణాలు: మెడ, చంక దగ్గర వాపు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రి వేడి చెమటలు, అలసట వంటివి కనిస్తుంటాయి.

చికిత్స: కీమోథెరపీ, రేడియోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, వైద్య పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ, ఇప్పుడు లింఫోమా చికిత్సలో విజయశాతం పెరిగింది. గతంలో క్యాన్సర్ గుర్తించడానికి చాలా రకాలుగా ఇబ్బందులు ఎదుర్యయేవి. ఇప్పుడు పెరిగిన సాంకేతికతో వ్యాధులను గుర్తించడం సులువుగా మారింది. కిమ్స్ సవీర అనంతపురంలో కూడా అనేక రకాలపై క్యాన్సర్లకు ఇప్పుడు విజయవంతంగా చికిత్స అందుతోంది.

## ప్రతి ఇంటిలోని గ్యాస్ స్టవ్‌లను రిపేర్ చేయించుకోవాలి



అగళి మేజర్ న్యూస్:అగళి లో ని శ్రీ సాయి దత్త ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు పంపించే సిబ్బందితో గ్యాస్ సిలిండర్లతో వంట చేసుకునే ప్రతి ఇంటి వారు గ్యాస్ స్టవ్ లను తనిఖీ చేయించుకోవాలని అశోక్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో గ్యాస్ స్టవ్ రిపేరీ కోసం వచ్చే మ్యాండేటరీ ఇన్స్ పె క్షన్ చేస్తున్న సిబ్బంది కి నామమాత్రపు ఫీజు రూ. 236 రూపాయలను చెల్లించాల్సి ఉంటుందని అశోక్ తెలిపారు. గ్యాస్ స్టవ్ లో మంట చిన్నగా వస్తున్నట్లయితే మరియు పాత్రలు నల్లగా మారితే బర్నర్ లోని రంధ్రాలను శుభ్రం చేయాల్సి ఉంటుందని, బర్నర్ హెడ్, బర్నర్ క్యాప్ మంట ఆరిపోతుంటే వాటిని క్లీన్ చేయడం జరుగుతుందన్నారు. ట్యూబ్ లో రంధ్రాలు పడిన కొత్త సురక్ష ట్యూబును అమర్చాల్సి ఉంటుందని తెలిపారు. అదే విధంగా ఇంటిలో గ్యాస్ సిలిండర్ కన్నా ఎత్తులో గ్యాస్ స్టవ్ ను ఉంచి వంట చేసుకోవాల్సి ఉంటుందన్నారు. మండలంలో సుమారు దీపం,ఉజ్వల తదితర గ్యాస్ సిలిండర్లు వినియోగదారులు మండల వ్యాప్తంగా సుమారు 6000 మందికి పైగా ఉన్నారని నెల రోజులు పాటు ఇంటింటికి వచ్చి తమ సిబ్బంది రిపేరీ చేసి డబ్బులు కట్టించుకుని బిల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామ సర్పంచ్ కు ముందుగానే సమాచారం తెలిపి దండోరా వేయించి ఆ గ్రామాలకు ఇన్స్ పెక్షన్ సిబ్బంది వస్తున్నట్లు అందరు సహకరించాల్సిందిగా ఆయన కోరారు . ప్రభుత్వము సంవత్సరానికి మూడు సిలిండర్ లను ప్రతి ఇంటికి ఉచితంగా ఇస్తున్నందున వారి అకౌంట్లో సబ్సిడీ నగదు జమ కావాలంటే ఆ సిబ్బందితోనే ఈ కేవైసీ ని చేయించుకోవాల్సి ఉంటుందన్నారు. మండలంలోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తప్పకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డాక్టర్ సుష్మాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం




అనంతపురం రూరల్ / నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంనకు చెందిన మలేరియా రామయ్య, డాక్టర్ గోవిందమ్మ మనవరాలు గా ప్రత్యేక గుర్తింపు పొందిన కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ ముచ్చుకోట సుష్మాకు బహుళ విద్యా ప్రస్థానం, పరిశోధన పట్ల అంకితభావం, సమాజ సేవా దృక్పథం యువతకు ఆదర్శప్రాయంగా నిలవడంతో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.ఆమె ఔషధ శాస్త్రాలలో విశేష ప్రతిభ కనబరుస్తూ, పరిశోధనలో నూతన ప్రమాణాలను నెలకొల్పారు.కీమోథెరపీ తీసుకుంటున్న సర్వైకల్ క్యాన్సర్ రోగులలో క్లినికల్ పరిమితులు, జీవన నాణ్యత, టాక్సిసిటీ పోలిక 2019%-%2025 ప్రొఫెసర్ డాక్టర్ ఈ.భవ్య, ఎం.ఫాం, పి హెచ్ డీ. ప్రొఫెసర్, విల్ సమ్ యూనివర్సిటీ చెన్నై మార్గ దర్శకత్వంలో అనంతపురం జిల్లాలో పరిశోధనలు నిర్వహించారు.ఈ అధ్యయనం గ్రామీణ ప్రాంతాల్లో సర్వైకల్ క్యాన్సర్ చికిత్సా ఫలితాలు, జీవన నాణ్యత మెరుగుపరచడానికి విలువైన సూచనలను అందిస్తుంది. డాక్టర్ సుష్మ ముచ్చుకోట ఫాండీ గోల్డ్ మెడల్స్ ,డిస్టింక్షన్ జెఎన్టీయు బీ బీ ఎమ్, ఎల్ ఎల్ బీ, హెచ్ ఎన్ ఎస్ డిగ్రీలు శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో పూర్తి చేసారు. అనేక జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలు ప్రచురించారు. ప్రస్తుతం ఆమె అధిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, బెంగళూరులో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, స్వతంత్ర బాధ్యత న్యాయశాఖ, పార్లమెంటరీ వ్యవహారాల రాష్ట్ర మంత్రి హోజరై, డాక్టర్ ఇశరి కె. గణేష్, వీస్టాస్ చాన్స్‌లర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 12 చెన్నైలో వెల్స్ యూనివర్సిటీ లో జరిగిన 16 వ వార్షిక పట్టాభిషేక మహాసభలో డాక్టర్ సుష్మా ముచ్చుకోట కు గౌరవ ప్రదమైన డాక్టర్ ఫిలాసఫీ డిగ్రీ ప్రదానం చేసారు. డాక్టర్ సుష్మా ముచ్చుకోట బహుళ ప్రస్తానం పరిశోధనలపై అంకితభావం సమాజ సేవ దృక్పథం నేటి యువతకు దార్శప్రాయంగా నిలుస్తున్నాయన్నారు.



## ఫయాజ్ భాషా ట్రస్ట్ ల్యాబ్‌కు మూడు వసంతాలు పూర్తి..

### – కేక్ కట్ చేసిన ట్రస్ట్ చైర్మన్ ఫయాజ్ బాషా

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో పేద ప్రజలకు, గర్భిణీ స్త్రీలకు షుగర్, బిపి ఇలాంటి పరీక్షలు ఉచితంగా ఫయాజ్ బాషా ల్యాబ్ అందిస్తూ ఆదివార%శీ% తో (సెప్టెంబర్ 14)మూడు వసంతాలు పూర్తి చేసుకున్నట్లు ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సిపి హిందూపురం పరిశీలకులు హిరాపురం ఫయాజ్ బాషా తెలిపారు.ఈ సదర్భంగా అయన ల్యాబ్ సిబ్బంది తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లడుతూ ఫయాజ్ భాష ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నో సేవలు అందించడం జరిగింది అన్నారు.అందులో భాగంగానే ఫయాజ్ భాష ట్రస్ట్ ల్యాబ్ కూడా పేద ప్రజల కోసం సేవలు అందిస్తుంది అని తెలిపారు. మరి కొన్ని అవసరమైన పరీక్షలు నామమాత్రపు ఫీజు చెల్లింపుతో చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, ల్యాబ్ సిబంది పాల్గొన్నారు.

## విందుకు హాజరైన జేసీ..

తాడిపత్రి, మేజర్ న్యూస్: సింగనమల నియోజకవర్గం పరిధిలోని ఎల్లనూరు మండల%శీ% కొడవండ్లపల్లి గ్రామం లో కొడవండ్లపల్లి అమ్మవారి సన్నిధిలో ఆదివారం ఏర్పాటు విందు లో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.జెసి రాకతో గ్రామంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చింతకాయమంద గ్రామం నందు జెసి దివాకర్ రెడ్డి మిత్రులు కేశవరెడ్డి స్వగృహానికి వెళ్లి సందర్శించారు. అక్కడినుంచి తిమ్మంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయలను సందర్శించారు. విందులో లో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ మంచి, చెడులను అడిగి తెలుసుకున్నారు. మీకు ఎ సమస్య వచ్చిన నేను ఉన్నానంటూ భరోసా ఇచ్చారు. దింతో మండలంలోని నాయకులంతా ప్రతి ఒక్కరం మీ వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లనూరు మండల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వెయ్యి మంది పాల్గొన్నారు.



## అనంతలో వ్యక్తి దారుణ హత్య

అనంతపురం క్రైమ్ మెజర్ న్యూస్ : అనంతపురం నగరంలో వివాహేతర సంబంధం ప్రధాన హత్యకు దారి తీస్తుంది. బుక్కరాయసముద్రం మండలం పొడరాళ్లకు చెందిన చిన్న పెద్దన్న దారుణ హత్యకు గురయ్యారు. అనంతపురం వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసు తెలిపిన వివరాల మేరకు... పొదరాలకు చెందిన పెద్దన్న కోళ్ల వాహనం డ్రైవర్ గా పని చేస్తున్నాడు. రాణి నగర్ లో ఉంటున్న అంజనమ్మతో మూడేళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడు. సుమారు ఐదు రోజుల కిందట ఇద్దరికీ వాగ్వాదం జరిగింది. అయితే శనివారం సాయంత్రం బుక్కరాయ సంవత్సరం పొడరాల నుంచి రాణి నగర్ కు వచ్చాడు. ఆదివారం ఉదయం హత్యకు గురయ్యాడు. అంజనమ్మ,ఆమె కుమారుడు రమేష్ ఈ హత్య చేసినట్లు మృతుడి పెద్ద కొడుకు గోపాల్ అనంతపురం వన్ టౌన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.